నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 7 డిసెంబర్ 2025 పేజీలు 11

# పోలీస్ శాఖలో హెూంగార్డుల సేవలు కీలకం

- సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి
- సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం




మాదాపూర్,మేజర్ న్యూస్ : పోలీస్ శాఖలో హెూంగార్డులు కీలకపాత్ర పోషిస్తున్నారని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి అన్నారు. శనివారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ లో హెూంగార్డుల 63 వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, జ్యుయెంటెడ్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్, సీనియర్ అధికారులు, హెూంగార్డుల సిబ్బంది హాజరయ్యారు. ముందుగా సీపీ అవినాష్ మొహంతి హెూంగార్డు ప్లాటూన్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాటాడుతూ 1946లో హెూంగార్డ్స్ సంస్థ ఏర్పడిన రోజు గుర్తు చేసుకునేందుకు డిసెంబర్ 6న దేశవ్యాప్తంగా హెూంగార్డు రైజింగ్ డే జరుపుకుంటారు. అప్పటి నుండి ఇది పోలీసులు, సాయుధ దళాలు మరియు విపత్తు ప్రతిస్పందన సంస్థలకు మద్దతు ఇచ్చే కీలకమైన సహాయక దళంగా పనిచేసి ందని అన్నారు.పోలీసశాఖలో హెూంగార్డులు అంతర్భాగమన్నారు. పోలీసులు పని చేసే అన్ని విభాగాల్లో హెూంగార్డులు పాత్ర ఉందని ప్రశంసిం చారు. జనవరి 2025: తెలంగాణలో మొదటిసారిగా హెూమ్ గార్డుల కోసం కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీను సైబరాబాద్‌లో స్థాపించామన్నారు. మిగతా 2లో

# ఇకనైనా మారరా?..

- ప్రజల ఇబ్బందులు మీకు పట్టవా??...
- మధురానగర్‌లో చెట్ల కొమ్మలను నరికి చేతులు దులుపేసుకుంటున్న విద్యుత్ సిబ్బంది
- కాలనీలో తరచూ ఇదే తంతు
- వారాల తరబడి కాలనీ వాసుల ఇక్కట్లు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఎప్పుడో ఒకసారి కాదు, ఎప్పుడూ ఇదే తంతు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో ఎప్పుడూ ఇదే తంతు. ఇది బాగా అలవాటై పోయింది. వివరాలలోకి వెళితే...మధురానగర్ కాలనీలో విద్యుత్ అధికారులు కాలనీ రోడ్ల పక్కన ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను 11 కేవీ ఎమర్జెన్సీ టీమ్‌తో తరచూ నరికి వేయిస్తున్నారు. ఈ పనిని కాంట్రాక్టర్‌కు అప్పగించి తమ బాధ్యత పూర్తయిందనిపిస్తున్నారు. ఇక సదరు కాంట్రాక్టరు కొందరు ప్రైవేటు సిబ్బందితో కొమ్మలను ఎడాపెడా నరికి వేయించి రోడ్లపై పారేసి, హమ్మయ్య మా పనైపోయింది, అని చేతులు దులుపేసుకొని వెళ్లిపోతున్నారు. ఇక అక్కడి నుండి మొదలవుతుంది. మిగతా 2లో

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్ నగర్,మేజర్ న్యూస్:ప్రజల అసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నా మని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్ నగర్ డివిజనులోని కోవల్ స్కూల్ గ్రౌండ్ పార్కును శనివారం సందర్శించారు. పార్కులను చేపట్టిన అభివృద్ధి పనులు, సౌకర్యాలను గురించి స్థానికులను అడిగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కుకు వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశిం చారు.దెబ్బతిన్న పాత్ వేలకు మరమ్మతులు చేయాలని సూచించారు. ఓపెన్ జిమ్,బెంచీలు వంటి సౌకర్యాలను కల్పించాల న్నారు.పచ్చదనం పెంపొందించాలని అధికారులకు తెలిపారు. అదే విధంగా ఓపెన్ జిమ్ అందు బాటులోకి తీసుకురావాలని తెలియజేశారు. టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నూతన లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు లైట్ల వెలుతురు పడేలా చూడాల న్నారు.నగరంలోనే అత్యధిక పార్క్ లు సనత్ నగర్ డివిజన్ లో ఉన్నాయని, ప్రజల భాగస్వామ్యం తో పార్క్ ల అభివృద్ధి, పరిరక్షణకు కృషి చేస్తామని ప్రకటించారు. మిగతా 2లో

## అర్ధరాత్రి క్షేత్రస్థాయిలో

# సజ్జనార్ ఆకస్మిక పర్యటన

పకడ్బందీగా నాకా బందీ "ఆపరేషన్ కవచ్"కు శ్రీకారం చుట్టిన నగర పోలీస్ కమిషనర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్‌లో శాంతిభద్రతలే లక్ష్యంగా నగర పోలీసులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాకా బందీ "ఆపరేషన్ కవచ్" కార్యక్రమం శుక్రవారం రాత్రినుంచి అర్ధరాత్రివ రకు విజయవంతంగా ముగిసిందని,ఈ ఆపరే షన్‌లో సుమారు 5వేల మంది పోలీసులతో ,150 ప్రాంతాల్లో ఏక కాలంలో రాత్రి 10.30 గంటలనుంచి అర్ధరాత్రి ఒంటి గంటవరకు మిగతా 2లో

# పోలీస్ శాఖలో హొంగార్డుల సేవలు కీలకం



**మొదటి పేజి తరువాయి :**ఈ సొసైటీ ద్వారా హొామ్ గార్డుల ఆర్థిక భద్రత, సంక్షేమం పెంపొందించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టామని సీపీ తెలిపారు. %ఎణఖీజ%, యాక్సిస్ బ్యాంక్‌లలో జీతం ఖాతాదారులు ఇప్పుడు ?33 లక్షల ఆరోగ్య భీమా, %ఱూణ% సంప్రదింపులు, సమగ్ర ఆరోగ్య పరీక్షలు ,వాటికీ సంబంధించిన వైద్య సదుపాయాలను పొందే హక్కు కలిగి ఉంటారని తెలిపారు.కార్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సేవా పరిస్థితులను మెరుగుపరచడానికి అనేక సంక్షేమ చర్యలను ప్రవేశపెట్టడంతో దశాబ్దలుగా హొంగార్డ్స్ వ్యవస్థ గణనీయంగా విస్తరించిందని అన్నారు. వీటిలో పరేడ్ అలవెన్స్‌ను రూ. 100 నుండి రూ. 200 కు పెంచడం, సహజ , ప్రమాదవశాత్తు మరణాలకు రూ. 5 లక్షల ఎక్స్-గ్రేషియా, , పోలీసు సిబ్బందికి అందించే మాదిరిగానే ఉన్ని జాకెట్లు, రెయిన్ కోట్లు అందజేస్తున్నామని అన్నారు.6 హొామ్ గార్డుల కుటుంబాలకు హెచ్ డి ఎఫ్ సి జీతం ఖాతా నుండి ఒక్కొక్కరికి రూ. 43 లక్షల ప్రమాద మరణ బీమా మొత్తాన్ని పొందారు, ఒక్కొక్కరికి ?43 లక్షల బీమా చెల్లించారు.మధ్యప్రదేశ్‌లో విధి నిర్వహణలో మరణించిన హొామ్ గార్డు అనంతయ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.15 లక్షల ఎక్స్‌గ్రాటియా మంజూరు చేసింది.1,053 మంది హొంగార్డులలో 912 మంది క్రెడిట్ సొసైటీలో చేరారని %ఱజ్రూ% సంజీవ్ తెలిపారు. పదవీ విరమణ మరియు అంత్యక్రియల ప్రయోజనాలతో పాటు 46 మంది లబ్ధిదారులకు రూ.92 లక్షల రుణాలు మంజూరు అయ్యాయని, గుండె జబ్బులు, క్యాన్సర్, మూత్రపిండాల రుగ్మతలు, నాడీ సంబంధిత పరిస్థితులు మరియు మార్పిడి ప్రక్రియలు వంటి క్లిష్టమైన చికిత్సల కోసం సైబరాబాద్ సంక్షేమ నిధి ? 38.19 లక్షలను పొడిగించిందని డీసీపీ సంజీవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డీసీపీ రితి రాజ్, ఐపీఎస్, బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్, ఐపీఎస్, రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్, శంషాబాద్ డీసీపీ బి. రాజేష్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డబ్ల్యూ%డ%సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కర్ణం, మాదాపూర్ ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ ఎస్. షమీర్, ఏసీపీ అరుణ్, తదితరులున్నారు.

# అర్థరాత్రి క్షేత్రస్థాయిలో సజ్జనార్ ఆకస్మిక పర్యటన





**మొదటి పేజి తరువాయి :**ఆపరేషన్ కవచ్‌ను నిర్వహించడం జరిగిందని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు. కేవలం ఆదేశాలకే సి.పి. పరిమితం కాకుంగా స్వయంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ రంగంలోకి దిగి,సౌత్ వెస్ట్ జోన్‌లోని టోలిచౌకి,పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ తదితర సమస్యాత్మక,కీలక ప్రాంతాల్లో పర్యటించి, తనిఖీలను ప్రత్యక్షంగా పర్యవేక్షించి,సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం బంజారహిల్స్‌లోని టిజిఐసిసిసికు చేరుకుని,ఆయన అక్కడినుంచి తనిఖీలను సి.సి.కెమెరాలద్వారా లా అండ్ ఆర్డర్ జాయింట్ సి.పి. తఫ్సీర్ ఇక్బాల్, ఇతర ఎస్.హెచ్.ఓ.లతో మాట్లాడి ఆపరేషన్ తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు.లా అండ్ ఆర్డర్ పోలీసులతోపాటు టాస్క్‌ఫోర్స్,ట్రాఫిక్,ఏ.ఆర్. బలగాల సమన్వయంతో ఈ స్పెషల్ డ్రైవ్‌నుకొనసాగించినట్లు ఆయన చెప్పారు. ప్రతి వాహనాన్న క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని,అనుమానితులను అదుపులోకి తీసుకోవడంతోపాటు సరైన పత్రాలులేని పలు వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. సుమారు 15వేల వాహనాలను తనిఖీచేసి,వాటిలో 1600 వాహనాలను సీజ్ చేసి,8మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో తుకారాం గేట్ పరిధిలో అర కిలో గంజాయినికూడా స్వాధీనం చేసుకున్నట్లు, మొత్తం 105 పెట్టీ కేసులను కూడ నమోదు చేయడం జరిగిందని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. ఆపరేషన్ కవచ్‌లో సిబ్బంది కనబర్చిన వృత్తి నిబద్ధతను నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్ నగరాన్ని నేర రహితంగా తీర్చిదిద్దడం,ప్రజల్లో భద్రతా భావానిన మరింత పెంపొందించడంకోసమే " ఆపరేషన్ కవచ్"పేరుతో ఈమెగా డ్రైవ్‌ను చేపట్టామన్నారు. చట్ట వ్యతిరేకక కార్యకలాపాలకు పాల్పడే వారు,సరైన పత్రాలు లేకుండా తిరిగేవారు,ఇకపై కఠిన చర్యలు ఏదుర్కొనక తప్పదని,శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని ఆయన స్పష్టంచేశారు. ఈ ఆపరేషన్ ఒక్క రోజుతో ఆగిపోదని, భవిష్యత్తులోను ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని,అర్థరాత్రి వేళ అంకితభావంతో విధులు నిర్వహించిన ఐదువేల పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు.

# శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో ఘనంగా విజ్ఞాన ప్రదర్శన (నాలెడ్జ్ ఎక్స్‌పో !



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థుల సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీసే ందుకు విజ్ఞాన పూర్వ ప్రదర్శన (నాలెడ్జ్ ఎక్స్‌పో) కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ సుజాత రావు హాజరయ్యారు. పాఠశాల చైర్ పర్సన్‌లు భవాని శంకర్, శిరీష శంకర్ కూడా పాల్గొన్నారు. **విద్యార్థుల వినూత్న ప్రదర్శనలు:** విద్యార్థిని, విద్యార్థులు తమ ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ సైన్స్‌కు సంబంధించి ఎన్నో కొత్త పరిశోధనలు (మోడల్స్) ప్రదర్శించారు. సైన్స్ మాత్రమే కాకుండా, విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలకు సంబంధించి వినూత్న ఆటలను, పజిల్స్‌ను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అదనంగా, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఆర్ట్ గ్యాలరీ, మరియు వివిధ రకాల ఆహారాలకు (ఫుడ్) సంబంధించిన ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. **అభినందించిన ముఖ్య అతిథి:** పిల్లల్లో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి పాఠశాల యాజమాన్యం ఎంతో కృషి చేసింది. ఈ కృషిని, అలాగే విద్యార్థుల అద్భుత ప్రదర్శనలను ముఖ్య అతిథి శ్రీమతి సుజాత రావు గారు ప్రత్యేకంగా మెచ్చుకొని, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంత గొప్ప కార్యక్ర మాన్ని నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని, ప్రధానోపాధ్యాయురాలిని, ఉపాధ్యాయులను వారు ప్రశంసించారు.

# ఇకనైనా మారరా?..

**మొదటి పేజి తరువాయి :**అసలు సమస్య. చెట్ల కొమ్మలను నరికేస్తున్నారు...బాగానే ఉంది. కానీ అలా నరికి పారేసిన కొమ్మలను ఎవరు తొలగించాలి. వారాల తరబడి అవి అలాగే ఉండడంతో కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులు ఇన్నీ అన్నీ కావు. ఇదే విధంగా వారం క్రితం కాలనీలోని జి-45, 46, 55, 77, 81, 99, 111 ఇండ్ల వద్ద నరికి కుప్పలు, తెప్పలుగా వేసిన కొమ్మలు అలాగే ఉండిపోయాయి. ఇదే విషయాన్ని విషయాన్ని కాలనీవాసులు, కాలనీ సంక్షేమ సమితి వారు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి విద్యుత్ ఎస్, డీఈ, ఏడీఈ తదితరులకు విన్నవించినా ఫలితం శూన్యం. సమస్యను బాధితులు విన్నవించడం, అధికారులు విని మిన్నకుండడం నిత్యకృత్యమైపోయింది. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకపోవడంతో చివరకు మధుకాలనీ సంక్షేమ సమితి వారు శనివారం డీసీఎంలను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి తొలగింపజేసుకున్నారు. ఇది ఈ ఒక్కసారి కాదు, ప్రతీసారి ఇదే తంతు జరుగుతోంది. చెట్లు నరికించేసిన అధికారులు తొలగించడం మా పని కాదులే...కాలనీ వాసులే తొలగించుకుంటారులే...అనుకుంటున్నారో ఏమో తెలియదు కానీ, ఇది ఎంతమాత్రం సమంజసం కాదని, ఈ విషయాన్ని చిత్తశుద్ధితో చేపట్టి సమస్య పునరావృతం కాకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఇదేవిధంగా ముున్ముందు సమస్య ఏర్పడితే తాము ఆందోళన చేపడతామని వారు హెచ్చరిస్తున్నారు. అధికారులూ....సమస్యకు పరిష్కారం ఆలోచించండి మరి.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

**మొదటి పేజి తరువాయి :**ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, జిహెచ్ఎంసీ డీసీ శ్రీనివాస్,ఈఈ వెంకటనారాయణ,వాటర్ వర్క్స్ జీఎం ప్రభాకర్, హార్టికల్చర్ అధికారి సిద్ధు,హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి,స్ట్రీట్ లైట్ డీఈ శిరీష,ఎలెక్ట్రికల్ ఏడీఈ వంశీకృష్ణ,నాయకులు సురేష్ గౌడ్,కరుణాకర్ రెడ్డి,ఖలీల్,కరీం లాలా, జమీర్,సమి ఉల్లా,కాలనీ వాసులు శేషగిరిరావు,ఆనంద్,శ్రీనివాస్ రెడ్డి,వంశీ,

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



వెంగళరావునగర్ మెయిన్ రోడ్డులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వర్థంతి కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, రాహుల్, చిలకల వెంకటేశ్వరరావు, సోమ, అజయ్, శ్రీనివాస్, ధనుంజయ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మణ్, కిషోర్, రాజేంద్రప్రసాద్, ఆనంద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

## భారత జాతి గర్వించదగ్గ నేత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత జాతి గర్వించదగ్గ నేత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం అంబేద్కర్ వర్థంతి సందర్భంగా మౌలాలి చౌరస్తాలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆమె, బీజేపీ నాయకులతో కలిసి పూలమా ల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం కార్పొరేటర్ సునీతయాదవ్ మాట్లాడు తూ భారత రాజ్యాంగాన్ని రచించిన బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావులలో ఒకరిగా నిలిచారని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్, సీని యర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యా దవ్, గున్నాల లక్ష్మణ్ గౌడ్, మేకల మోహన్ యాదవ్, ధనుంజయ, వెంకటేష్ ముదిరాజ్, మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, అంబేద్కర్ విగ్రహా కమిటీ సభ్యులు దుర్గేష్, సిలుముల కృష్ణ, సిలుము ల కిరణ్, డివిజన్ ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్ అనిల్ కుమార్, శ్రీని వాస్ యాదవ్, వెంకటేష్ నేత, ప్రసాద్ చౌదరి, శాంతారాం, రమణ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్స్‌లో విజయవంతంగా అరుదైన చికిత్స




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : మెడికవర్ హాస్పిటల్స్, సికింద్రాబాద్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం అరుదైన అకలేషియా కార్డియా వ్యాధితో బాధపడుతున్న 61 ఏళ్ల మహిళకు ఆధునిక Per Oral Endoscopic Myotomy (POEM) చికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఆహారం మింగడంలో తీవ్రమైన ఇబ్బంది, దగ్గు, వాంతులు, ఛాతి మండింపు వంటి లక్షణాలు పెరుగుతూ, చివరికి ద్రవాలు కూడా మింగలేని స్థితి రావడంతో రోగి మెడికవర్ వైద్యులను సంప్రదించారు.

ప్రారంభంగా చేసిన %జు% స్కాన్‌లో అన్నవాహిక గణనీయంగా విస్తరించినట్లు గుర్తించగా, అనంతరం నిర్వహించిన ఎండోస్కోపీ మరియు హై-రిజల్యూషన్ మానోమెట్రీ పరీక్షల్లో అకలేషియా కార్డియా నిర్ధారణ అయింది. ఈ వ్యాధిలో లోయర్ ఈసోఫేజియల్ స్ఫింక్టర్ సడలకపోవడం వల్ల ఆహారం అన్నవాహికలో చేరి నిలిచిపోవడం, బరువు తగ్గడం మరియు ఆహారం ఊపిరితిత్తుల్లోకి వెళ్లే ప్రమాదం పెరుగుతాయి. సాధారణ ఆమ్లత్వం లేదా చిన్న మింగుడుపై ఇబ్బంది వంటి లక్షణాలతో కనిపించడం వల్ల చాలా కేసులు ఆలస్యంగా గుర్తించబడుతున్నాయని వైద్యులు తెలిపారు.

ఈ సవాలుతో కూడిన కేసులో, మెడికవర్ గ్యాస్ట్రోఎంటరాలజీ బృందం ఎలాంటి బయట కోతలు లేకుండా పూర్తిగా ఎండోస్కోపిక్ విధానంలో %ూూజువీ% ప్రక్రియను విజయవంతంగా నిర్వహించింది. ప్రత్యేక ఎండోస్కోపిక్ సాధనాలతో లోయర్ ఈసోఫేజియల్ స్ఫింక్టర్‌కు సంబంధించిన కండరాలను విడదీయడం ద్వారా ఉన్న అడ్డంకిని తొలగించారు. చికిత్స అనంతరం రోగి మరుసటి రోజే ద్రవాలు తీసుకునే స్థితికి చేరుకుని స్పష్టమైన ఉపశమనం పొందారు.

ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, సికింద్రాబాద్ సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. కృష్ణ గోపాల్ మాట్లాడుతూ, "%ూూజువీ% వంటి ఆధునిక ఎండోస్కోపిక్ పద్ధతులు అన్నవాహిక వ్యాధుల చికిత్సలో విప్లవాత్మక మార్పు తీసుకొస్తున్నాయి. మింగడంలో ఇబ్బంది, ఛాతి మంట లేదా దీర్ఘకాలిక ఆమ్లత్వం వంటి లక్షణాలను ఎప్పుడూ పట్టించుకోవాలి. సమయానికి వైద్యులను సంప్రదిస్తే అకలేషియా కార్డియా వంటి అరుదైన సమస్యలను శస్త్రచికిత్స అవసరం లేకుండా సురక్షితంగా, సమర్థవంతంగా చికిత్స చేయవచ్చు" అని తెలిపారు.

అంతర్జాతీయ ప్రమాణాల ఆధునిక సాంకేతికత, నైపుణ్యం కలిగిన వైద్య బృందం, అత్యుత్తమ మద్దతు వ్యవస్థతో మెడికవర్ హాస్పిటల్స్, సికింద్రాబాద్ గ్యాస్ట్రోఎంటరాలజీ రంగంలో విశిష్ట విజయాలను కొనసాగిస్తోంది.

## రాజ్యాంగం సూచించిన బాధ్యతలను పాటించాలి : సనత్ నగర్ కాంగ్రెస్ నేతలు



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రజలు హక్కుల కోసం పోరాడటమే కాకుండా రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు సూచించిన బాధ్యతలను కూడా పాటించాలని సనత్ నగర్ కాంగ్రెస్ నేతలు అన్నారు.శనివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని సనత్ నగర్, అమీర్ పేట డివిజనుల్లోని ఆయన విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సమాజంలోని పేదలు,బడుగు,బలహీన వర్గాల వారికి న్యాయం జరుగుతుందన్నా..వారి స్వరం బలంగా వినిపిస్తోందన్నా దానికి కారణంగా బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.వారి సంక్షేమానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ,ఆచరిస్తూ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలు, స్థానికులు తదితరులున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కుట్రలు : సిందం శ్రీకాంత్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అధికారం కోసం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బూటకపు మాటలు చెప్పిన కాంగ్రెస్ బీసీలకు తీరని ద్రోహం చేసిందని, బీసీలను అవమానిస్తూ, వారి మనోభావాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు న్యాయవాది సిందం శ్రీకాంత్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా 42శాతం రిజర్వేషన్లు బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, కాంట్రాక్టులలో కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో అమలులో ఉన్న 25శాతం బదులుగా కేవలం 17శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించడం, బీసీలపై కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. ఈ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ యువతలో తీవ్ర నిరాశ, ఆవేదన నెలకొంటోందని అన్నారు. కాంగ్రెస్ నాయకత్వం బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రకటనలు, వ్యవహారశైలి వల్ల తీవ్రమైన అసంతృప్తి వ్యాపించిందని అన్నారు. నల్గొండ జిల్లాలోని ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలే దీనికి స్పష్టమైన ఉదాహరణలని అన్నారు.

# ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దళితులపైన దాడులు అలాగే వివక్ష ఇంకా ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. దళితుడు అనే వ్యక్తి ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్న దాడులు ఆగటం లేదని, ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి సీజే గవాయి పైన బూటు విసరడం రాజ్యాంగం విలువలను కాలరాస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో గాని ఈ దేశంలో గాని ఎక్కడో ఒకచోట దళితుల పైన హత్యలు అత్యాచారాలు దాడులు జరుగుతూనే ఉన్నాయని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పార్టీ నాయకులు సిలువేరు శ్రీనివాస్ మాదిగ, రాసమల్ల యాదగిరి మాదిగ, భూరు రవి మాదిగ, మట్ట నరసింహులు, సీనియర్ దళిత నాయకులు భూదాల విజయభాస్కరరావు, మద్దెల సత్యనారాయణ, హనుమకొండ ప్రేమ్ కుమార్, బాలరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అన్మగల్ బస్తి కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



హయత్ నగర్, మేజర్ న్యూస్: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అన్మగల్ బస్తి కమిటీ ఆధ్వర్యంలో హయత్ నగర్ పాత రోడ్డు ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ నాయకులు, హయత్ నగర్ స్థానిక కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ రెడ్డి, అన్మగల్ బస్తి అధ్యక్షులు జెనిగె కుమార్, టియు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, విగ్రదాత బోడ నరసింహ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, ప్రజా కళాకారుడు జెనిగె విష్ణు, గంగని కిషన్, గంగని నాగేష్, జెనిగె రమేష్, కాటపాక బాబురావు, కోటపాక రమేష్, కాటపాక శివ, కాటపాక కృష్ణ, గుడేటి లింగస్వామి, మందాల డానియల్, బోడ శ్రీరాములు, బిజెపి నాయకులు బండారి భాస్కర్, గుడాల మల్లేష్, ఎర్రవెల్లి సత్తి, దుబ్బాక యాదగిరి, హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగని శ్రీను, రాష్ట్ర నాయకులు వడ్డెర సంఘం ఎల్లన్న , తెలంగాణ ఉద్యమకారులు వస్పరి బలరాం కుర్మా, బోడశమ్, గంగని ప్రవీణ్ , వస్పరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్‌పై అవగాహన



హయత్ నగర్, మేజర్ న్యూస్: సైబర్ క్రైమ్ పై హయత్ నగర్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం కుంట్లూరులో ని నారాయణ జూనియర్ కాలేజీలో సీఐ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫ్రాడ్ కాల్ ఫుల్ స్టాప్ అనే కార్యక్రమాన్ని చేపట్టి, సైబర్ నేరాలతో జరుగుతున్న నష్టాన్ని వివరించారు. విద్యార్థులు సైబర్ క్రైమ్ వలలో పడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది మల్లేష్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HONBLE XX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD**
O.S.NO: 5052 OF 2025

Between:
1. Master Luv Prithvi Pratap Singh S/o Late Pratap Singh, Age 16 yrs Occ Student. 2. Baby Nidhi Pratap Singh, D/o Late Pratap Singh Age 10 yrs Occ Student. 3.Baby Navya Pratap Singh, D/o Late Pratap Singh Age 10 yrs Occ Student. All are Presently residing at H.No.14-4-79,Nampally, Hyderabad, TG. Plaintiffs No. 1 to No. 3 being minors Are being represented by their Adopted Guardian Mr. Bhupender Singh, S/o Dr. Kartar Singh, Age 35 yrs Occ Business R/o # H. No. No. 3-6-69/4/1/1, 3-6-69/4/1/3, 4/1/1 and 4/1/K, Avanthi Nagar, Hyderguda, Hyderabad. ..Plaintiffs

AND

1. The Tahsildhar [M.R.O] Nampally Mandal, Hyderabad.
2. All others Concerned…Defendants

To:-
All others Concerned

This is to bring to your notice that the above-named Plaintiffs have filed SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS THE LEGAL-HEIRS OF THE DECEASEDLATE PRATAP SINGH AND LATE MRS. MAYUARI SINGH,vide O.S. No. 5052 of 2025, on the file of The XX Junior Civil Judge, City Civil Courts At: Hyderabad, and the matter is posted on 05-01-2026 at 10:30 AM. It is hereby informed those having any claims/ objection, may bring them before the court on above mentioned date failing which the matter will be heard exparte.

Sd/- **THOMAS LLOYD, GAURAV KWATRA, SHAIK ATHAR PARVEZ, T. SESHAGIRI &SYED MUDASSAR NAZAR**
Advocates
# 5-9-314/1, First Floor, St. Joseph, Cathedral, Gunfoundry, Hyderabad-1,
Cell: 9849179263

summons

**IN THE COURT THE HON'BLE PRL JUNIOUR CIVIL JUDGE COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT:: AT:: KUSHAIGUDA**
O.S.No 811 OF 2025

Between:
1. Smt.Veldoj Anjali Devi W/o Late Ch.Satyanarayana Charry, Aged about 37 Years, Occ: Housewife,
2. Ch.Shivani D/o Late Ch. Satyanarayana Charry, Aged about 18 Years, Occ: Student,
3. Ch.Manikanth S/o Late Ch. Satyanarayana Charry, Aged about 17 Years, Occ: Student, Plaintiff No.1 to 3 are R/o H.No.1-10-23-199-20/75/B, Laxminarasimha Colony, N.N. Colony, Kushaiguda, Kapra, Medchal-Malkajgiri District, Telangana State. …Plaintiffs

And

1.Tahasildar Kapra, Kapra Mandal Medchal-Malkajgiri District.,
2.All concerned …Defendants

Please take the notice that the plaintiffs are filed to the above Suit for Succession Certificate and the Plaintiffs are the Legal Heirs of Diseased Ch.Satyanarayana who was died on 01-12-2009 if any Person/s is/are Claiming to be the Legal Heirs of Diseased, or, having any Objection in Any Granting the said relief and approach to the above said Court, either in Person or through Advocate at 10-30 A.M. on 17-12-2025 and file your Objections/ Contentions with Documentary Proof, failing which the matter will be heard and decided ex-party.

// BY COURT ORDER//
**T.Ajay Kumar Goud,** Advocate
H.No.1-101/B, Kushaiguda,
Hyderabad, Pin No.500062
Counsel for the Plaintiffs
Ph No.9440143817

**IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**
O.S. No. 5044 of 2025

Between:-
1. Smt Sharada Kedia,
2. Sri Ravinder Kedia,
3. Sri Dilip Kumar Kedia
4. Smt Sangeetha Goenka
5. Smt Kalpana Gupta

All are R/o. H.No. 19-2-226/2, Situated at Miralam Tank Road, Bahadurpura,Hyderabad. .... Plaintiffs

And

1. Mandal Revenue, Bahadurpura Mandal,Hyderabad.
2. All Concerned ....Defendants

To,
All Concern

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status ofLate Prabhu Dayal Kediain O.S.No. 5044 of 2025 and the same is posted to 29-12-2025at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
**GAURAV KWATRA**
**Thomas Joseph Lloyd**
Advocates& Associates
COUNSEL FOR PLAINTIFFS
Office at M1 & M2, H.No. 3-6-728, Himayathnagar, Hyderabad
Ph. 9885058221.

# సేంద్రియ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తాయి

### కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్





కొండాపూర్,మేజర్ న్యూస్ : సేంద్రియ గ్రామీణ ఉత్పత్తులకు ప్రాధాన్యతివ్వాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని మజీద్ బండలో నూతనంగా ఏర్పాటు చేసిన 'వరం' ఆర్గానిక్ స్టోర్ ను శనివారం కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుందని, గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు ప్రస్తుతం మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవని అన్నారు. నిర్వాహకులు మురళి మరియు వారి కుటుంబ సభ్యులను ఆర్గానిక్ స్టోర్ ను ఏర్పాటు చేసినందుకు అభినందించారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత పాటిస్తూ.. సరసమైన ధరలకు సరుకులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మురళి, సంతోష్ రెడ్డి, పవిత్ర లక్ష్మి, నారాయణ, దీపక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలు..!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : క్రీడాకారుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు తనను తాను రక్షించుకునే విధంగా నమ్మకం కలిగే విధంగా తీ ర్చిదిద్దాలని తైక్వాండో చాంపియన్ షిప్ అసోసియేషన్ కోశాధికారి సీహెచ్ మారుతి వరప్రసాద్ అన్నారు. 2 వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ ,తైక్వాండో సబ్ జూనియర్ 2025 పోటీలు సరూర్నగర్,ఇండోర్ స్టేడియం ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఆత్మరక్షణతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చన్నారు. అనంతరం,, మారుతి వరప్రసాద్ ,,మాట్లాడుతూ పి ల్లల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు. ప్రతి పోటీల్లో జయ అపజయాలు సర్వసాధారణమని, ఓడిపోయామని కుంగిపోరాదని వారు సూచించారు. మరోసారి ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో 400,మంది పాల్గొనగా విజేతలకు మీర్ వహాజ్ అలీఖాన్, మహేశ్వర్, కొమ్మయ్య, మల్లిక, గుర్రం కృష్ణ, నరసింహ, బి, కృష్ణ,సర్టిఫికేట్లు అందజేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి : భాగ్యానంద్ రావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని తెలంగాణ ఉద్యమకారులు, ఆ పార్టీ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు మోనార్ భాగ్యానంద్ రావు అన్నారు. శనివా రం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ. వర్ధంతిని పురస్కరించుకొని మౌలాలి కస్తూరీ బానగర్ చౌరస్తాలోని లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన, తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించా రు. ఈ సందర్భంగా భాగ్యానంద్, ఉస్మాన్ లు మాట్లాడుతూ ఆనాడు కేసీఆర్ చేసిన రాజీ లేని పోరాటంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి, బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టి కల్ 3 ద్వారా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం భార తదేశ రాజ్యాంగాన్ని రచించి మనకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ప్రసాదించిన మహా మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారు కొని యాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు దుర్గేష్, స్వామి, బీఆర్ఎస్ నాయకులు సిలుముల కిరణ్, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

### అగర్వాల్ సమాజ్ ఎఎస్టి సూపర్ సింగర్స్ పోస్టర్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ తెలంగాణ నిర్వహించనున్న ఎ ఎస్ టి సూపర్ సింగర్స్ పోస్టర్ను శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 15 నుంచి 22వ తేదీ వరకు ఈ పోటీలు బషీర్ బాగ్ లోని భారతీయ విద్యా భవన్ లో జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, గౌరవ మంత్రి వికాష్ కుమార్ కేషన్, కార్యక్రమ ఛైర్మన్ డాక్టర్ దిలీప్ పసారి, నిర్వాహక కమిటీ సభ్యులు మహేంద్ర అగర్వాల్, దినేష్ చంద్ర అగర్వాల్, అశోక్ జిందాల్, పంకజ్ సంఘి, ముఖేష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పర్వదినం, నూతన సంవత్సరం సందర్భంగా ఏరోనోవా" లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్




కూకట్పల్లి : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని మూన్ లైట్ ఎంటర్టైన్మెంట్స్ వారి నిర్వహణలో నూతన సంవత్సర సంక్రాంతి సందర్భంగా కొత్త సంవత్సరంలో 2026 జనవరి 2,3,4వ తేదీల్లో "ఏరోనోవా" పేరుతో లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ కూకట్ పల్లి పీఎన్ఆర్ ఎంపైర్ షాపింగ్ మాల్ నందు శ్రీ శ్రీ బ్రాండ్విట్ హాల్ నందు 3 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్స్పో నందు చేనేత వస్త్రాలు, హస్తకళలు, జువెలరీ, ఫ్యాషన్, ఆర్గానిక్స్, గృహోపకరణాలు, హెల్త్ కేర్ ప్రొడక్ట్స్ మరెన్నో వస్తువులు ప్రదర్శన మరియు అమ్మకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎక్స్పో బ్రోచర్ లాంచింగ్ శ్రీశ్రీ బ్యాంక్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, పి. పరమేశ్వర రావు, డాక్టర్ సౌజన్య, భగవాన్, డాక్టర్ సుధాకర్, ఏళ్ల వరప్రసాద్, నిర్వాహకులు సుధాకర్ కిరణ్ వీరితో పాటు పలువురు మహిళా వ్యాపారులు, డ్వాక్రా మహిళా సంఘాలు, చిరు వ్యాపారస్తులు భారీగా పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఎక్స్ పో ఫోను కూకట్ పల్లి నియోజకవర్గం పరిసర ప్రాంత వాసులందరు వినియోగించుకోవాలన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు విచ్చేసి ఈ ఎగ్జిబిషన్ ను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ప్రేమ్ నగర్ అంబేద్కర్ భవన్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రేమ్ నగర్లోని అంబేద్కర్ భవన్లో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రేమ్ నగర్ బస్తీ కమిటీ పెద్దలు జి. రామచందర్, టి. వెంకటేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత కె. భగవాన్ దాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అతిథులు అంబేద్కర్ గారి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ మహనీయుని సేవలు, సమానత్వం కోసం చేసిన పోరాటం గురించి వివరిస్తూ భావోద్వేగపూరితంగా మాట్లాడారు.ఈ సందర్భంగా పేదలకు, మున్సిపల్ కార్మికులకు మాజీ ఎమ్మెల్సీ ఎమ్మె.ఎస్. ప్రభాకర్ రావు పంపిన చీరలు మరియు బట్టలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు మున్నాబాయ్, ప్రధాన కార్యదర్శి కే.బి. నర్సింగ్ రావు, కుతుబ్షాహీ మసీద్ కమిటీ ప్రధాన తాహిర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, రాధా శ్యామ్, కె.ఆర్. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# స్నాక్స్ పంపిణీ. .!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోని శ్రీ రాంచంద్ బాలికల ఉన్నత పాఠశాలలో రాం దూర్వాసుల పిల్లలకు స్నాక్స్,సానిటరీ న్యాప్కిన్స్ మరియు నోటుబుక్స్ పంచిపెట్టారు.తాను ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించానని,ఎక్కడ చదివాను అనేది ముఖ్యంకాదని బాగా చదువుకుని చిన్నారులందరు ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయురాలు సుప్రియ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పూజా సామాగ్రి పంపిణీ. .!!



ముషీరాబాద్ నియోజకవర్గం లోని రామ్ నగర్ డివిజన్ వెజిటేబుల్ మార్కెట్ ఎదురుగా గురు స్వామి వినోద్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అయ్యప్ప పడి పూజకు అవసరమయ్యే పూజా సామాగ్రిని పంపిణీ చేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ , బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, వివిధ డివిజన్ల ప్రెసిడెంట్లు శంకర్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వై శ్రీనివాస్, వల్లాల శ్యామ్ యాదవ్, కార్యదర్శులు సురేందర్, ఆకుల అరుణ్ కుమార్, ముచ్చకుర్తి ప్రభాకర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ గుప్తా, శ్రీధర్ చారి, శివ ముదిరాజ్, ఆకారం శ్రీనివాస్, ప్రవీణ్ ముదిరాజ్, బల్వంత్ రాజు తదితరులు పాల్గొన్నారు - ముషీరాబాద్ మేజర్ న్యూస్

# పేక మేడల్లా అక్రమ నిర్మాణాలు..

**పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు..**
**అనుమతులు ఒకలా నిర్మాణం మరోలా**




సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : తార్నాక డివిజన్ పరిధిలోని లాలపేట ప్రధాన రహదారికి ఆనుకొని లాలపేట మజీద్ ఎదురుగా ఒక నిర్మాణం, సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని తార్నాక డివిజన్ లో గల్లీ గల్లీలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అనుమతికి మించి అక్రమ అంతస్తులు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు నోట్ల కట్టలకు, పై అధికారుల ఒత్తిడికి, ప్రజాప్రతినిధుల భయానికి అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. సర్కిల్ పరిధిలో వందల్లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా కేవలం ఆఫీసుకు పరిమితం కావడం పలు విమర్శలకు తావిస్తోంది. సికింద్రాబాద్ సర్కిల్ లో అక్రమ నిర్మాణదారుల వద్ద నుంచి అధికారులు ఫ్లోర్ కు లక్షల్లో సెటిల్మెంట్లు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తార్నాక డివిజన్ పరిధిలోని లాలపేట ప్రధాన రహదారికి ఆనుకొని లాలపేట మజీద్ ఎదురుగా ఒక నిర్మాణం, మంజరి ఆసుపత్రి పక్కన మరో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈ రెండు అక్రమ నిర్మాణాలు జీహెచ్ఎంసి నుంచి తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా జి ప్లస్ 2 అనుమతి తీసుకొని అదనంగా ఒకటి, రెండు అంతస్థులు నిర్మిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల విషయమై టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి వెళ్లి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం వెనక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల నుంచి సర్కిల్ జెడ్ సి, డిసి, ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్ వరకు లక్షల్లో మామూలు వెళ్లాయని అందుకే ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సికింద్రాబాద్ సర్కిల్ జెడ్ సి, డిసి, ఏసీపీ స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరడా జులిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## హయత్ నగర్‌లో అంబేద్కర్ వర్ధంతి





హయత్ నగర్, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని హయత్ నగర్ లో నిర్వహించారు. శనివారం బిజెపి హయత్ నగర్ డివిజన్ ఎస్ సి మోర్చా అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు మరువలేనివి : పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమాజం కోసం తన జీవితాన్ని ధార పోసిన మహోన్నత వ్యక్తి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మౌలాలి కస్తూరిబానగర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త, మేధావి, భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభిమానించి గౌరవించే వ్యక్తులలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక్కరు అని దేశానికి ఆయన చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కృష్ణ, హమీద్ భాయ్, గడ్డం సత్తి, దేవసాయం, మంద భాస్కర్, సీనియర్ నాయకురాళ్ళు మైము దా బేగం, షేక్ జాన్ బీ, నర్సింగ్ రావు, షకీల్,మొహమ్మద్, ముక్తార్, ప్రేమ్, జగదీష్,అన్వర్, నాయక్, ఆరిఫ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, శివ, నరసింహ,నాని, హరీష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## విధివిధానాలకు దిశానిర్దేశం చేయడంలో నాట్య శాస్త్ర సమీక్ష దోహదం




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : కూచిపూడి నృత్యాన్ని ప్రామాణీకరించి, తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహణలో నిర్వహించే పరీక్షా విధివిధానాలకు ఒక దిశానిర్దేశం చేయడం అత్యంత అవసరమని పలువురు ప్రముఖ నృత్య గురువులు పేర్కొన్నారు. సిద్ధ నాట్య కళా సమితి ఆధ్వర్యంలో కూచిపూడి నాట్యం సర్టిఫికెట్ పరీక్ష ప్రథమ, ద్వితీయ సంవత్సరం డిప్లొమా విద్యార్థినులకు సిద్ధాంతం , ప్రాయోగిక అంశాలపై నిర్వహించిన సదస్సులో ఆచార్య భాగవతుల సేతురామ్ మాట్లాడుతూ.. కూచిపూడి నాట్య గురువులందరినీ ఒకే వేదిక పైకి ఆహ్వానించి, ఇలాంటి సదస్సును నిర్వహిస్తున్నందుకు సిద్ధ నాట్య కళా సమితి సభ్యులను అభినందించారు. ఇలాంటి అవగాహన సదస్సులను నిర్వహించాలని అభిలషించారు. కూచిపూడి నృత్య అభ్యసించే సర్టిఫికెట్ డిప్లొమా విద్యార్థినులకు ఈ సమీక్ష ఎంతో ఉపయోగకరమైనదని పేర్కొన్నారు.నృత్య గురువులు డాక్టర్ పసుమర్తి శేషుబాబు,డాక్టర్ అనురాధ జొన్నలగడ్డ, డాక్టర్ కె. అనితా రావు, డాక్టర్ కె. యామిని యశోద, ప్రియాంక వెంపటి రవిశంకర్ ఈ సదస్సులో పాల్గొని యువ నృత్యక ళాకారి ణులకు, గురువులకు కూచిపూడి శాస్త్రం, తాళం-లయ, పాఠ్యాంశాలపై విలువైన సూచనలు అందించారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ సుమిత్ర పార్థసారథి వ్యవహరించారు.సంస్థ అధ్యక్షురాలు వాణి రమణ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభమైన కార్యక్రమంలో సిద్ధనాట్యకళా సమితి సభ్యులు నిష్టల సుధామాల, రేణుక ప్రభాకర్, అడపా భరణి, నళిని రమణ, ఆర్. చంద్రశేఖర్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. శ్రీలత నారపరాజు వందన సమర్పణ చేశారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన నేత అంబేద్కర్ : మేకల నగేష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహానుభావుడు అని, అసమనతులు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహానేత అని, భారత రాజ్యాంగాన్ని ప్రాణం పోసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని దళిత రత్న అవార్డు గ్రహీత నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఐక్యవేదిక చైర్మన్ మేకల నగేష్ అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్, రాజీవ్ గృహకల్ప, ప్రగతి నగర్ కమాన్ బావార్చి దగ్గర ఉన్న విగ్రహాలకు ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగొన్న స్వరాజ్యాన్ని స్థాపించడం కోసం ప్రతి ఒక్కరు చేస్తూ ఆయన అడుగుజడలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవల సేన జాతీయ సంస్కృతిక సేన అధ్యక్షులు డాక్టర్ ఎస్ పి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రనాయక్, గోపాల్ మహారాజ్, దళిత రత్న అవార్డు గ్రహీత, మాల కులాల యునైటెడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొదమగండ్ల అమృతయ్య, బాల పీరు, ముత్యాలు, లబిశెట్టి నరేష్ గుప్తా, పాల శ్రీనివాసులు, సురేష్, శ్రీనివాసులు, రవీందర్ నాయక్, మల్లయ్య నాయక్, శంకరన్న, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిజెపి శ్రేణులు హిమాయత్ నగర్ లో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే బడుగు బలహీన వర్గాలు స్వేచ్ఛ ఫలాలను దేశంలో అనుభవిస్తున్నాయని అన్నారు. ఆయన ఆశయాల సాధనలో అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు , తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంబేద్కర్‌కు చిత్రా లే అవుట్ వాకర్స్ క్లబ్ నివాళులు

## దేశ ప్రజల అభ్యున్నతికి అంబేద్కర్ సేవలను కొనియాడిన చిత్రా లే అవుట్ పార్క్ వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి యస్. రామచంద్రరావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రా లే అవుట్ పార్క్‌లో వాకర్స్ క్లబ్ (301) చార్టర్ నెం. ( 1465) ఎల్బీనగర్ వారి ఆధ్వర్యంలో వాకర్స్, క్లబ్ సభ్యులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి యస్. రామచంద్రరావు మాట్లాడుతూ సమాజ మార్పు కోసం ఒక వినూత్న మార్గం అవలంభించి భారత దేశాన్ని భారీ వినాశనం నుండి కాపాడిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. 1952లో కొలంబియా విశ్వ విద్యాలయం నుండి లా శాస్త్రంలో డాక్టరేట్ పొందిన అంబేద్కర్ సమాజంలో దళితులకు సముచిత గౌరవం, హక్కులు గుర్తింపు ఇవ్వాలని ఉద్యమం ప్రారంభించి ఒక జాతీయ కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారని గుర్తు చేశారు. దేశానికి ప్రజలకు ఆయన చేసిన మహోన్నత మైన సేవలకు గుర్తింపుగా 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత గౌరవ బిరుదు భారత రత్న ఇచ్చి జాతి సమైక్యత, చాటిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రా లే అవుట్ వాకర్స్ సీనియర్ సభ్యులు, మహిళా వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి : మాజీ మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జవహర్‌నగర్ మాజీ మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బాలాజీనగర్‌లోని జీహెచ్ఎంసీ జవహర్‌నగర్ కార్యలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘణంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు కల్లేపల్లి సదానందర్, బల్లి శ్రీనివాస్, కుతాడి సాయి, రంగుల శంకర్, పల్లపురవి, కమల్, సన్ని, మారగోని వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్, శిల్పి సత్యనారయణ, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# ఈశ్వరాచారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

- చారి సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- ఈశ్వరాచారి అంత్యక్రియల్లో కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలన్న సంకల్పంతో ఆత్మ బలిదానంతో రిజర్వేషన్లు వస్తాయన్న ఆశయంతో ఆత్మ బలిదానం చేసుకున్న అనుముల సాయి ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని, వారి సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం డిమాండ్ చేశారు. శనివారం సాయి ఈశ్వరచారి అంత్యక్రియల్లో బిసి నాయులతో కలిసి జగన్నాదం పాల్గొన్నారు. బిసిల కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కోరికతో ఆత్మ బలిదానం చేసుకున్న ఈశ్వరాచారి ఆశయ సాధన కోసం బిసిలంతా ఏకతాటిపై ఉద్యమించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకు సంబందం లేకుండా పార్టీ ఏదైనా బిసిలను గెలిపించుకోవాలని జగన్నాదం కోరారు. అంత్యక్రియల కార్యక్రమంలో బిసి నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, కుందారం గణేష్‌చారి, విశ్వకర్మ మహాసభ గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, ముఖ్య సలహదారులు కనపర్తి లక్ష్మణాచారి, సంయుక్త కార్యదర్శి సునకపు సత్యనారాయణ, మహిళా ఉపాధ్యక్షురాలు గంగాభవాని, సీనియర్ నాయకురాలు శ్రీలక్ష్మి, మహిళా కార్యదర్శి వడ్ల అరుణ, కౌలె లోకనాధం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచశాంతికి బుద్ధిజమే శరణ్యం : పద్మశ్రీ కొలకలూరి ఇనాక్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : ప్రపంచ శాంతికి బుద్ధిజమే శరణ్యమని యస్.వి.యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ పేర్కొన్నారు. రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో గౌతమబుద్ధ ఫౌండేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రముఖ కవి డా.బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో డా.కోగంటి ఉషారాణి రాసిన "ఉషోదయ సాహితీ కిరణాలు" కోగంటి శాంతిశ్రీ రాసిన "నిశ్శబ్ద శాంతి గీతం' పుస్తకాలను కొలకలూరి ఇనాక్,బి.యస్.రాములు ఆవిష్కరించారు.బుద్ధుని సందేశాలను ముందు తరాలకు అందించడానికే గౌతమ బుద్ధ ఫౌండేషన్ స్థాపించామని వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఉషారాణి తెలిపారు. బుద్ధుని సందేశాలు ప్రపంచ దేశాల ప్రజలను ఎంతగానో ప్రభావితం చేశాయని బుద్ధం శరణం గచ్ఛామి,ధర్మం చరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి అన్న మూడు సూత్రాలు ప్రపంచమానవాళిని శాంతిమార్గంలో నడిపిస్తాయని బి.ఎస్.రాములు ఉద్ఘాటిం చారు.కోగంటి ఉషారాణి, కోగంటి శాంతిశ్రీల కవితా సంకలనాల్లో అనేక సామాజిక అంశాలకు సంబంధించిన కవితలున్నాయని డా.రాధా కుసుమ తెలిపారు. కార్యక్రమంలో డా.పి. విజయలక్ష్మి పండిట్, డా.వి.డి.రాజగోపాల్, డా.జెల్ది విద్యాధర్, యలవర్తి ధనలక్ష్మి, చీకోలు సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన సంగీతపు రాజలింగం,ఆరికపూడి రఘు,అంజనీ కుమారి,గొట్టిపర్తి యశోద,డా.రాధా కుసుమ,బరిగెల శివ,జర్నలిస్ట్ బుచ్చయ్య తదితర పదిహేను మందిని గౌతమ్ బుద్ధ జ్ఞానరత్న పురస్కారాలతో ఘనంగా సన్మానించారు.డా.అరవ రవీంద్రబాబు నిర్వహణలో జరిగిన కవి గాయక సమ్మేళనం సభికులను అలరించింది.

# 'అల్లా'దయతో కోలుకుంటున్న 'నయూమ్ ఖాన్'

## బాధితుడిని పరామర్శించిన మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ ఉప్పరి గూడకు చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎంజీకె నయీమ్ ఖాన్ ఇటీ వల గుండెపోటుకు గురైన విషయం అందరికీ తెలిసిందే. ఆ సమయంలోనే బాధితుడిని మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తన స్వంతంగా రూ 2 లక్షల నగదు అందజేశారు. అంతే కాకుం డా నయూమ్ ఖాన్ వైద్య ఖర్చులు అన్ని తానే భరిస్తానని హమీనిచ్చిన విషయం తెలి సిందే. ఆనాటి నుంచి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నయూ మ్ ఖాన్ ను శనివారం మరో మారు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామ ర్శించారు. అన్నింటికి తాను అండగా ఉంటా నని బాధితుడికి, కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపారు. అక్కడి వైద్యులను కలిసి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కుని, మెరుగైన వైద్యం అందజేయాలని కోరా రు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత రావు మాట్లాడుతూ బాధితుడు నయూమ్ ఖాన్ కు స్టంట్ వేశారని, అల్లా దయతో కోలు కుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆయన బాగానే ఉన్నారని, మెరుగైన వైద్య చికిత్స అందుతుందన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

## -కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయా ల్సిన అవసరం ఉందని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని గౌతంనగర్ డివిజ న్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, మల్లికార్జున్ న గర్, న్యూ వెంకటేశ్వర నగర్, మిర్జాలగూడల లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయా దవ్, బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపపేట్ డివిజన్ పరిధిలో చంపాపేట్ చౌరస్తా, కట్టుకోని కుంట వద్ద రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి అంబేద్కర్ చేసిన దిశా నిర్దేశం, భవిష్యత్ భారతాన్ని పదిలం చేసేలా వారు చూపిన మార్గం సదా ఆచరణీయం. అంబేద్కర్ ఆదర్శాలను ముందుకు తీసుకెళుతూ, వివక్షలు లేని వికసిత్ భారత్ వైపు అడుగులు వేసేలా ప్రతి ఒక్కరూ కృషి చెయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగన్, బైగల్లా రాము, కట్ట వెంకటేష్, పోరెడ్డి రవీందర్ రెడ్డి,లింగాల దశరథ్ గౌడ్, పాశం శ్రీశైలం, యోగి రాజ్, శ్రీధర్ గౌడ్, శ్రవణ్ కుమార్, అంజి, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వరచారి మరణం ఇది ప్రభుత్వ హత్యే : బీజేపీ ఓబీసీ మోర్చా



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్న విరక్తితో ఆత్మ హత్య చేసుకున్న సాయిఈశ్వరచారి మర ణం ముమ్మాటికీ ఇది ప్రభుత్వ హత్యే అని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జెవీ ఎన్ మంగేష్ కుమార్, మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ కిరణ్ కుమార్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ కోసం శుక్రవారం ఆత్మహత్య చేసు కుని అసువులు బాసిన ఈశ్వరచారి పార్థవ దేహాన్ని శనివారం ఓబీసీ మోర్చా, మహిళా మోర్చా నాయకులు సందర్శించి పూలమాల లతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఓబీసీ మోర్చా నాయకులు మాట్లాడు తూ…బీసీలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చక పోవ డం వల్లనే సాయిఈశ్వర చారి ఆత్మబలి దానం చేసుకున్నాడని, ఇలా ఇంకా ఎంత మంది బీసీలు చనిపోవాలని వారు ప్రశ్నించా రు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కనువిప్పు కలి గి బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరికెల సుధ, భానుచందర్, పత్తి రఘుపతి, పులి బలరాం, రాజేష్ చార్య, ఎల్ వీ రెడ్డి, జయశంకర్, భీమరాజు తదితరులు పాల్గొన్నారు

# గచ్చిబౌలి డివిజన్ మంజీరా డైమండ్ హైట్స్‌లో ప్రజా సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మంజీరా డైమండ్ హైట్స్ కాలనీలోని ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శనివారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీ వీధుల్లో పర్యటించిన కార్పొరేటర్ ని నివాసితులు భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయిన విషయాన్ని తెలియజేస్తూ, పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కాలనీ ప్రజలు కోరారు. దీంతో స్పందించిన గంగాధర్ రెడ్డి సంబంధిత అధికారులకు సమస్యలను నోట్ చేసి, అవసరమైన నిధులు కేటాయించి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న కార్పొరేటర్ ను కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లో ప్రతి కాలనీ, బస్తీలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే తమ లక్ష్యమని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ కాలనీ వాసులు పి.ఆర్. రావు, రాకేష్, అర్జున్, ఫణి సుందరాచారి, సీనియర్ నాయకులు శేఖర్, శ్రీశైలం, , మహిళలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

**కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సొంత నిధులు……** డివిజన్ పరిధిలోని కేశవ నగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ,గోపనపల్లి ఆలయాల వద్ద కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తన సొంత నిధులతో కమ్యూనిటీ హాళ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ హాళ్లు సమావేశాలు, పూజా కార్యక్రమాలు, మహిళా సంఘాలు, వృద్ధులకు, సేవ కార్యక్రమాలకు ఉపయోగపడేలా అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ప్రతి బస్తీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా డివిజన్ లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కొనసాగుతుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేశవ నగర్ బస్తీ వాసులు,గోపనపల్లి తండా వాసులు,సీనియర్ నాయకులు,స్థానిక నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గత 50 ఏళ్ళకుపైగా అన్ని పార్టీల నేతలకు-వార్డ్ మెంబర్‌నుంచి ఎం.పి.స్థాయి నేతలకు ఏన్నికల ప్రచార సామాగ్రి పంపిణీ

## స్థానిక ఏన్నికల పుణ్యంతో కిసాన్ ప్రెస్‌కు తరలివచ్చిన ఏన్నికల అభ్యర్థులు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రింటింగ్ ప్రెస్ రంగంలో పేద,మధ్యతరగతి వర్గాల నేతలు,వినియోగదారులకు సరసమైన ధరకే సామాగ్రిని అందజేసి,వారి ఆదరణను చూరగొంటున్న ప్రింటింగ్ ప్రెస్ సంస్థ అయిన "కిసాన్ ప్రెస్". ఏన్నికల్లో పోటీచేసే ఆయా స్థాయి నేతలు తప్పని సరిగ్గా ఏన్నికల ప్రచారంకు కావల్సిన అన్ని రకాల సామాగ్రిని కొనుగోలు చేసేందుకు గత 75నుంచి నేటివరకు నగరం అఫ్జల్‌గంజ్ శంకర్ షేర్ హోటల్ ఏదురుగానున్న "కిసాన్ ప్రెస్"కు వస్తుంటారు. 1951లో కిసాన్ ప్రెస్‌ను అప్పటి యాజమాని అయిన స్వర్గీయ ఏడుదొడ్ల వెంకట్‌రామ్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభం అయిన ఈ ప్రింటింగ్ ప్రెస్ నేటివరకు ప్రింటింగ్ ప్రెస్ రంగంలో తన సత్తాను చాటుకుంటుంది. అప్పట్లో అందరికి ఏన్నికల ప్రచార సామాగ్రి కావలంటే కేరాఫ్ అడ్రస్‌నుమాత్రం ఠక్కున "కిసాన్ ప్రెస్" పేరును చెప్పేవారు. ప్రస్తుతం గత 50 ఏళ్ళనుంచి వెంకట్‌రామ్‌రెడ్డి కుమారుడు అయిన ఏడుదొడ్ల సత్య ప్రకాష్‌రెడ్డి (73) కిసాన్ ప్రెస్‌ను అన్ని తానై చూసుకుంటున్నారు. వార్డ్ మెంబర్,గ్రామ సర్పంచ్,ఎం.పి.టి.సి.,జడ్.పి.టి.సి.,జిల్లా పరిషత్ చైర్మన్,ఏమ్మెల్యే,ఏమ్మెల్సీ,లోక్‌సభ,కౌన్సిలర్,కార్పొరేటర్,మేయర్,మున్సిపల్ చైర్మన్‌వంటి పదవులకు ఏన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు,ఏన్నికల ప్రచారంకోసం తమకు కావల్సిన ఏన్నికల సామాగ్రిని చాలా మేరకు కిసాన్ ప్రెస్‌కువచ్చి కొనుగోలు చేస్తుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలో కిసాన్ ప్రెస్‌కు అన్ని పార్టీల నేతలనుంచి విశేష ఆదరణ లభిస్తుంది. గతంలో గ్రామస్థాయినుంచి ఏన్నికల్లో పోటీచేసిన నేతలు నేడు దేశ స్థాయిలో బడా నేతలుగా చెలామణి అవుతున్నారంటే,అందుకు ఇక్కడి కిసాన్ ప్రెస్‌దికూడ ఎంతో కీలక పాత్ర ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ టెక్నాలజీ శరవేగంగా వృద్ధి చెందుతున్నప్పటికి, నేటికి కిసాన్ ప్రెస్‌కు ఆదరణ ఏమాత్రం తగ్గలేదు. వాస్తవానికి మొట్ట మొదట కిసాన్ ప్రెస్ 1951లో ప్రింటింగ్ ప్రెస్ పనులు చేపడుతూ,అనంతరం 1960లో ప్రింటింగ్ పనులతోపాటు ఏన్నికల ప్రచార సామాగ్రి తయారికి శ్రీకారంచుట్టింది. ప్రధానంగా అన్ని రకాల ప్రింటింగ్ సామాగ్రి, కరపత్రాలు,డోర్,వాల్ పోస్టర్లు,బ్యాడ్జి,బ్రోచర్‌ల తయారిలో కిసాన్ ప్రెస్ అందెవేసిన చెయ్యిగా పనిచేసింది. అంతేగాక మల్టీ కలర్‌లోకూడ టెక్స్ట్ బుక్స్,గ్రామ పంచాయతీలకు కావల్సిన అన్ని రకాల రిజిస్టర్లు,స్టేషనరిలుకూడా సరఫరా చేస్తుంది. అంతేగాక అఫ్జల్‌గంజ్‌లోని కిసాన్ ప్రెస్‌నుంచియేగాక, మౌలాలిలో కూడా భారీ ప్రింటింగ్ మిషన్‌ను ఏర్పాటుచేసి,అక్కడినుంచికూడా అన్ని రకాల సామాగ్రిని అవసరమైన వారికి అందజేస్తున్నారు. అంతేగాక ప్రభుత్వ పరిశ్రమలకు కావల్సిన ప్రింటింగ్ పనులుకూడ చేపడుతున్నట్లు కిసాన్ ప్రెస్ యాజమాని ఏడుదొడ్ల సత్య ప్రకాష్‌రెడ్డి "మేజర్‌న్యూస్"కు తెలిపారు. తమ




తండ్రి ఆశయ సాధనకోసం కిసాన్ ప్రెస్‌ను మరింత విస్తరించడమేగాక, ప్రింటింగ్ ప్రెస్ పేరు,ప్రతిష్టలను కాపాడుకుంటూనే వస్తున్నట్లు ఆయన చెప్పారు. తమవద్ద వచ్చే వినియోగదారులకు సరసమైన ధరలకే ప్రింటింగ్ సామాగ్రి అందజేస్తున్నామన్నారు. కిసాన్ ప్రెస్ నాటినుంచి నేటివరకుకూడా వినియోగదారుల ఆదరణ చూరగొంటుందని,తమ సంస్థ వినియోగదారులకు సేవలు అందించడంలో అన్ని వేళల్లో ఏప్పటికి సిద్ధంగా ఉంటుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఈ ప్రింటింగ్ ప్రెస్‌లో 50 మందివరకు ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం స్థానిక ఏన్నికలు రావడంతో ఒక్కసారిగా అన్ని పార్టీలకు చెందిన ఛోటా ,మోటా నేతలు,సంఘ సేవకులు ఏన్నికల ప్రచార సామాగ్రికోసం కిసాన్ ప్రెస్‌కు తరలిరావడంతో, కిసాన్ ప్రెస్‌కు కూడా ఏన్నికల వేడి పట్టుకుంది. కిసాన్ ప్రెస్ అంటే రైతుల ప్రెస్‌గా నాటినుంచి నేటివరకు అనగా సరిగ్గా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ చిన్న కథనం. జై జవాన్…. జై కిసాన్….

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మధిర సత్యనారాయణ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపురాలో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని స్మరిస్తూ మహా పరి నిర్వాణ దివస్/వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలమండలి గౌరవ అధ్యక్షులు జి. లక్ష్మినారాయణ,మధిర సత్యనారాయణలుకల్సి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ సామాజీక నిర్మాణాన్ని మార్చిన గొప్ప దార్శనికుడు,సమానత్వం శక్తిని మనకు నేర్పిన గొప్ప నాయకుడని వారు శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిదులు జి. వినయ్‌కుమార్,డి. సంతోష్‌కుమార్, వై. జస్వంత్‌కుమార్,ఎం.మహేష్‌బాబు, ఏన్నాళ్ల యశ్వంత్‌కుమార్. కె.బింటూ, చాట్ల రాజేష్, సాయి,రాములు, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రూప శిల్పి బి.ఆర్ అంబేద్కర్

## డాక్టర్ పివి రవి శేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : నేటి ప్రజా స్వామ్యానికి ఆయువు పట్టు లాంటి భారత రాజ్యాంగ రూప శిల్పి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆలుపెరుగని కృషి చేసిన మహానుబావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం అంబేద్కర్ వర్థంతిని పురస్కరించుకుని ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహానీయుడికి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో చిగురిస్తున్న కుల, అసమానతలను అంతమొందించేందుకు కృషి చేద్దామని ఆయన కలలు నెరవేర్చే దిశగా అడుగులు వేద్దామని రవి శేఖర్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు విజయ్ కుమార్, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర అవినాష, భారత్ కుమార్, కుటుంబరావు, మోజెస్, జాన్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి.ఆర్ అంబేద్కర్




అల్లాపూర్, మేజర్‌న్యూస్ : నేటి ప్రజా స్వామ్యానికి ఆయువు పట్టు లాంటి భారత రాజ్యాంగ రూప శిల్పి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆలుపెరుగని కృషి చేసిన మహానుబావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధింతిని పురస్కరించుకుని మోతీనగర్ చౌరస్తావద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహానీయుడికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై భీమ్ యాదగిరి, బోరబండ డివిజన్ అధ్యక్షుడు పావనం శివ శంకర్ మాల (బొట్టు శివ) జనరల్ సెక్రటరీ జి దశరథం భీమ్, సంజీవ్, చిరుత బాలరాజు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# ఏ.పి.మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికలకు సర్వం సిద్ధం

## ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏ.పి.మహేష్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికలను సజావుగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి తెలిపారు. శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్,సరోజినీ నాయుడు వనిత మహావిద్యాలయాల్లో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లను,పోలింగ్ బూత్‌లను,పోలింగ్ బాక్సులను,పోలింగ్ సామాగ్రిని పంపిణీ ప్రక్రియను,బ్యాలెట్ పత్రాలను క్షుణ్ణంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,పోలీసు అధికారులతోకల్సి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ బ్యాంకు డైరెక్టర్లకోసం ఈనెల 7వ తేదిన ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సర్వం సిద్ధం చేశామని,ఎన్నికలు ఉదయం 9.00 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలవరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో సుమారు 37వేల 142 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని,అందుకుగాను మొత్తం 78 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,ఇందులో భాగంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్,సరోజినీ నాయుడు వనిత మహావిద్యాలయంలో 68 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మహరాష్ట్ర,రాజస్థాన్,ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలోని మూడు జిల్లాల్లో కలుపుకుని 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎన్నికలు జరుగు నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలవద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. పోలింగ్ సామాగ్రిని పంపిణీ పూర్తి చేశామని,ఎన్నికలు సజావుగా,ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా జరుపుటకు సరిపడా సిబ్బందిని నియమించామన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాలని, ఓటింగ్ సమయంలో నిబంధనలు తప్పక పాటించాలని,ఏలాంటి తప్పులు దొర్లకుండా బాధ్యతతో పాటు జాగ్రత్తగా వ్యవహారించాలని ఆయన సూచించారు. పోలింగ్ జరుగు పరిసరాల్లో ఏలాంటి సంఘటనలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,సెంట్రల్ జోన్ అదనపు డి.సి.పి. బి. ఆనంద్, ఏ.సి.పి. ప్రవీణ్‌కుమార్,లా ఆఫీసర్ శ్రీధర్,స్పెషల్ ఎగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ జ్యోతి,డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ ప్రసన్న,నాంపల్లి మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్,సి.ఐ. భరత్‌కుమార్,రెవెన్యూ అధికారులు,ఇతర శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్‌ఐసి హైదరాబాద్ డివిజన్ 19 వ జనరల్ బాడీ సమావేశం

- ఎల్‌ఐసి కి ఏజెంట్లు మూల స్తంభాలు
- వృత్తిలో వారి అంకితభావమే సంస్థ ఎదుగుదలకు నిదర్శనం
- లక్షల కుటుంబాల నమ్మకం ఎల్‌ఐసి
- మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు ఏజెంట్లు మూల స్తంభాలు లాంటివారని, కుటుంబాలకు రక్షణ కల్పించే ఫైనాన్షియల్ డాక్టర్లని మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్ సమీపంలో ఉన్న కేకే గార్డెన్స్ లో శనివారం డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ డివిజన్ కౌన్సిల్ 19వ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌ఐసి ఏజెంట్లకు ప్రధానంగా కావలసినది నిజాయితీ. వారి మాటలను గౌరవించి కొన్ని లక్షల కుటుంబాలు భాగస్వాములుగా ఎల్‌ఐసి లో గుర్తించబడతాయన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి వారి కుటుంబానికి రక్షణగా నిలిచే పాలసీలను అందించడం వలనే వారిని ఫైనాన్షియల్ డాక్టర్లుగా వర్ణించారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో వృత్తి పరమావధిగా భావించి సంస్థ ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ హైదరాబాద్ డివిజన్‌లో ప్రస్తుతం 22 శాఖలు మరియు 16 ఉపగ్రహ శాఖలు ఉన్నాయి, మొత్తం 15,107 మంది ఏజెంట్లు ఉన్నారు, వీరిలో 3,466 మంది బీమా సఖి ఏజెంట్లు ఉన్నారు. వీటిలో 9,668 ఏజెంట్లు చురుకుగా ఉన్నారు, వీరిలో 1,869 మంది బీమా సఖి వర్గానికి చెందినవారు, 288 మంది సి ఎల్ ఐ ఏ ఏజెంట్లు, 2,704 మంది పర్యవేక్షక ఏజెంట్లు సంస్థలు కొనసాగుతున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశాలలో, మేము మా ఐఎల్ ఐ ఏ ఎఫ్ ఐ-1964 అభివృద్ధి మరియు కార్యకలాపాలను ప్రదర్శించాము, ఏజెన్సీ వృత్తిలో ప్రేరణను పెంపొందించాము. ప్రతి ఏడాది ఏడాది మేము మా స్వంత ఎల్ ఐ ఏ ఎఫ్ ఐ భవన్‌లో నిర్మాణ దినోత్సవం మరియు ఏజెంట్ల వృత్తిపరమైన రక్షణ దినోత్సవంతో పాటు మా జాతీయ పండుగలు - స్వాతంత్ర్య దినోత్సవం మరియు గణతంత్ర దినోత్సవాలను నిరంతరం జరుపుకుంటామని గుర్తు చేశారు. అనంతరం హైదరాబాద్ డివిజనల్ కౌన్సిల్ నూతన అధ్యక్షులుగా నియమితులైన సుదర్శనమ్ ఆయనతోపాటు సెక్రటరీ డి సీనయ్య కోశాధికారి దేవేందర్ లు ప్రమాణ స్వీకారం చేశారు. వారిని పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . కార్యక్రమంలో వెంకట్ రెడ్డి అధ్యక్షులు (ప్రస్తుత), గూడె సీనయ్య, శ్రీ వాత్సవ రీజినల్ హెడ్, పూరి వెంకటేశ్వర్లు చైర్మన్, సింగారపు శ్రీనివాస్ చైర్మన్, బి ఎన్ చారి చైర్మన్, బి శ్రీరామ్ ట్రెజరర్, ఎంఎస్ మూర్తి ఉపాధ్యక్షులు, ఎస్ బి శ్రీనివాసచారి సెక్రటరీ జనరల్ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది

## మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమసమాజ స్థాపనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన పోరాటం,కృషి మరువలేనిదని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ అన్నారు. శనివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఆయన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ తో కలిసి ఆనంద్ బాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ మాట్లాడుతూ నాడు సమా జంలో ఉన్న అంటరానితనం, వివక్షతను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిదని కొని యాడారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి న యోధుడు అంబేద్కర్ అని ఘనంగా నివాళులర్పించారు.ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు డాక్టర్ బాబా సాహేబ్ అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా లభించిన ఫలాలే నేడు మనం అందరం అనుభవిస్తున్నామని తెలిపా రు. ఆ మహనేత ఆశయాల సాధనకు అంకి తమై మనమందరం కలిసి కట్టుగా ముందడు గు వేద్దామని ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోరి సత్య మూర్తి, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నేతలు బాబు, సత్యనారాయణ, శంకర్, మంద భాస్కర్, మైముదా బేగం, షేక్ జాన్ బీ, షకీల్, సంపత్ రావు,కిషోర్, బ్రహ్మయ్య, రామక్రిష్ణ, శివాజి తదితరులు పాల్గొన్నారు

# కర్మ ఫలితాన్ని హరించేది స్వామి సన్నిధానమే

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : అయ్యప్ప దీక్ష మనసును భక్తితో నింపి, బాహ్య ప్రపంచపు అలజడుల నుండి దూరంగా ఉంచి, అంతర్గత శక్తిని పెంచి, కర్మ ఫలితాన్ని హరించేది స్వామి సన్నిధానమేనని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేర్చడానికి సహాయపడుతుందని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి గజానన అపార్ట్మెంట్స్ నందు నిర్వహించిన అయ్యప్ప మహపడిపూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంద్రియాలను నిగ్రహించుకొని అయ్యప్ప స్వాములు మండల రోజుల పాటు నిర్వహించే కఠిన దీక్షలలో అయ్యప్ప దీక్ష ఒకటని, అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : డా.బి.ఆర్.అంబేద్కర్ అడుగు జాడల్లో అందరం నడుద్దామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.శనివారం డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గృహకల్ప సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు,కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుదంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నత మూర్తి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్.డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీకళ, జయ, హరి, కుమారి, కళ్యాణి, దేవి, నరసింహారావు, రెడ్డి, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా రాజ్యలక్ష్మి గోదా అమ్మ వార్ల వార్షికోత్సవం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం హిల్‌కాలనీ రామగిరి క్షేత్రంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవాలయంలో రాజ్యాలక్ష్మి గోదా అమ్మ వార్ల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం శ్రీ లక్ష్మినారాయన హవనం, 9 గంటలకు 108 కలశాలతో అమ్మ వార్లకు అభిషేకం, ఉదయం 11 గంటలకు ఉత్సవాలకు హాజరైన శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనం కార్యక్రమం జరిగింది. భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారి మంగళశాసనములు అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ టి. లక్ష్మారావు, ప్రధాన కార్యదర్శి చింతల రవికుమార్, కోశాధికార పద్మనాభరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ - సమాజ హితం కృష్ణ గోపాల్ సేవా సమితి లక్ష్యం

### సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్‌అగర్వాల్, ఉపాధ్యక్షులు నరోత్తమ్‌కుమార్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃమానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో సమాజంలోని పేదలు, అనాధలు, వృద్దులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతో కృష్ణ గోపాల్ సేవా సమితి ముందుకు సాగుతుందని సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ నరోత్తమ్‌కుమార్‌లు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం సమితి ఆధ్వర్యంలో వృద్దులకు అల్పాహారం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సమితి కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, ఈసీ సభ్యులు సిద్దార్ధ్ పాల్కం, సునిల్ ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాంజా మెడకు చుట్టుకుని తెగిన రక్తనాళాలు,

**• కాపాడిన కామినేని ఆసుపత్రి వైద్యులు • హెల్మెట్ పెట్టుకున్నా తప్పని ప్రమాదం**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సంక్రాంతికి ఇంకా దాదాపు 40 రోజులకు పైగా ఉన్నా ఇప్పటి నుంచే మాంజా ప్రమాదాలు మొదలైపోయాయి. నగరంలోని గుర్రంగూడ ప్రాంతానికి చెందిన కార్తీక్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రముఖ సంస్థలో పనిచేస్తున్నారు. ఆయన ఇంటి నుంచి నాగోలు వైపు తనకు కాబోయే భార్యతో కలిసి బైక మీద వెళు తుండగా ఉన్నట్టుండి మెడకు ఏదో పట్టుకున్నట్లు అయ్యింది. తీరా చూస్తే.. అప్పటికే మెడ తెగిపోయింది. అటుగా వెళ్తున్న మరో వ్యక్తి అతడిని గమనించి వెంటనే సమీపంలో ఉన్న కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ కార్తీక్‌కు సత్వరం చికిత్స అందించి రక్తనాళాలు తిరిగి అతికించిన కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ రిషిత్ బత్తిని ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.కార్తీక్ తనకు కాబోయే భార్యతో కలిసి వెళ్తుండగా కామినేని ఫ్లై ఓవర్ ఎక్కిన కాసేపటికి అతడి మెడకు మాంజా చుట్టుకుంది. హెల్మెట్ పెట్టుకున్నా కూడా మెడ భాగంలో అది గట్టిగా కోసుకుంది. దాంతో అతడి మెడ కండరాలతో పాటు, పైపైన ఉండే రక్తనాళాలు కూడా తెగిపోయాయి. అయితే అదృష్టవశాత్తు లోపలి భాగంలో ఉండే ప్రధాన రక్తనాళాలు గానీ, శ్వాసనాళం గానీ గాయపడకపోవడంతో అతడికి మరీ ఎక్కువగా ఇబ్బంది కలగలేదు. అయితే, రక్తనాళం తెగడంతో రక్తస్రావం ఎక్కువగా ఉంది. ఆస్పత్రికి తీసుకురాగానే ముందు ఎమర్జెన్సీలో రక్తస్రావం ఆపేందుకు ప్రయత్నించారు. అది సాధ్యం కాకపోవడంతో వెంటనే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించాం. అరగంటలోపే శస్త్రచికిత్స ప్రారంభించి అతడికి తెగిపోయిన రక్తనాళాలను తిరిగి అతికించడంతో పాటు.. కండరాన్ని కూడా కుట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయగలిగాం. మాంజాను చేత్తో తీయడానికి ప్రయత్నించడంతో అతడి చేతి వేళ్లకు కూడా గాయాలయ్యాయి. అతడితో పాటు వెనక కూర్చున్న యువతికి మెడ దగ్గర, కంటి దగ్గర స్వల్ప గాయాలు మాత్రమే కావడంతో ఆమెకు ప్రాథమిక చికిత్స చేశాం..సంక్రాంతికి ఇంకా చాలా సమయం ఉన్నా ఇప్పటినుంచే పతంగులు ఎగరేయడం మొదలైంది. అయితే, అవి తెగిపోయినప్పుడు వాటికి వాడుతున్న మాంజాలు కూడా తెగిపోయి.. గాలికి వేలాడుతూ ఇలా రోడ్డు మీద వెళ్లేవాళ్ల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. గాజు పూసిన మాంజాలు ఎక్కువ ప్రమాదకరంగా ఉంటాయి. వీటి నియంత్రణకు ఇప్పటినుంచే అధికారులు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఇలాంటి ప్రాణాంతక ప్రమాదాలు మరిన్ని జరిగే అవకాశం ఉంటుంది అని డాక్టర్ రిషిత్ బత్తిని తెలిపారు. లిఈ శస్త్రచికిత్సలో ఇంకా జూనియర్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ సయ్యద్ మరూఫ్ అలీ, చీఫ్ కార్డియాక్ అనెస్థటిస్ట్ డాక్టర్ సురేష్ కుమార్, కన్సల్టెంట్ అనెస్థటిస్ట్ డాక్టర్ రవళి సాదె పాల్గొన్నారు.

కాపాడింది కూడా కామినేని వైద్యుడే : తనను ఈ ప్రమాదం నుంచి కాపాడి ఆస్పత్రికి తీసుకెళ్లినది కూడా కామినేని ఆస్పత్రికి చెందిన వైద్యుడేనని బాధితుడు కార్తీక్ తెలిపారు. "నేను నాకాబోయే భార్యతో కలిసి నాగోలు వైపు వెళ్తున్నాను. 40 కిలోమీటర్లలోపు వేగంతోనే వెళ్తుండగా ఉన్నట్టుండి ఏదో కోసుకున్నట్లు అనిపించింది. చెయ్యి పెట్టి చూసేసరికి హెల్మెట్ లోపల నుంచి మాంజా కనిపించింది. అది తగిలిచెయ్యి కూడా కోసుకుపోయింది. వెంటనే బండి పక్కకి తీసి ఆపేశాను. తర్వాత మెడదగ్గర నొప్పి ఉంది ఏంటా అని చెయ్యి పెడితే చెయ్యి అంతా రక్తం ఉంది. ఈలోపు అటుగా వచ్చిన వైద్యుడు తన కర్చీఫ్ ఇచ్చి అదిమిపట్టుకోమన్నారు. రెండు మూడు ఆటోలు ఆపినా ఆగలేదు. దాంతో ఆయన తన బండి మీద దగ్గర్లో ఉన్నకామినేని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఎమర్జెన్సీలో అడ్మిట్ అయ్యాను. తర్వాత అరగంటకు ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లారు. నన్ను ఆస్పత్రిలో చేర్పించింది కూడా ఒక వైద్యుడే అని తర్వాత తెలిసింది. ఇంకా సంక్రాంతికి చాలా సమయం ఉన్నా ఇప్పటినుంచే ఇలా మాంజాలు తగలడం మొదలైతే రోడ్డు మీద వెళ్లేవారికి చాలా ప్రమాదం " అని కార్తీక్ చెప్పారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన చెన్నోజు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃభారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కార్పోరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి హస్తినాపురం చౌరస్తాలో ఉన్నఅంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ అభ్యున్నతి కోసం, అసమానతలు లేని స్వేచ్చ భారతం కోసం అహర్నిశలు శ్రమించిన డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు నేటికి నెరవేరకపోవడం విచారకరమని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

### డా. బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి అఖిల భారత విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం సారధ్యంలో విశ్వ కర్మ నాయకులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా దేశంలోని బడుగుల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషిని జగన్నాదం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహాసభ గౌరవాధ్యక్షురాలు సావిత్రిపట్నాల, ముఖ్య సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, కౌలె లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్‌కు నివాళులు అర్పించిన మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మిప్రసన్న సాహెబ్‌నగర్ చౌరస్తాలో ఉన్న డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎస్ సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాహెబ్‌నగర్ శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్, ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పొరంద జగ్‌మోహన్, కోశాధికారి కొంగర మహేష్, ఉపాధ్యక్షులు పొరంద లక్ష్మయ్య, బోడ శేఖర్, ఆనంద్, పొరంద నర్సింహ్మా, కొంగరి నరేష్, బాలకృష్ణ, శంకర్, బాలు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సంకట హర చవితి సందర్భంగా ఎన్జీఓస్‌కాలనీ గణేష్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

### ఆలయ కమిటీ కార్యదర్శి సోమయాజులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసంకట హరచవితి సందర్భంగా ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి సోమయాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటలకు గణపతి అభిషేకం, అర్చన, ఉదయం 10 గంటలకు గణపతి హోమం, సాయంత్రం 7 గంటలకు సంకటహర గణపతికి విశేష అభిషేకం, అర్చన హారతి, మంత్ర పుష్పం, తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొనదలచిన భక్తులు 9390197132 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

# తెలుగు సినిమా పరిశ్రమలో చెరగని ముద్ర సావిత్రి

● మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ● ఘనంగా మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకలు ● పలువురు ప్రముఖులకు సత్కారాలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 6 : సావిత్రి నటనకు సాటిలేదని, తెలుగు సినిమా పరిశ్రమలో ఆమె చిరస్థాయిగా నిలిచిపోయిందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అన్నారు. సంగమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం "సావిత్రి మహోత్సవ్" (మహానటి సావిత్రి 90 జయంతి వేడుకలు) శనివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఏపీ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, సినీ నటుడు మురళీమోహన్, నటి రోజారమణి, రచయిత తనికెళ్ల భరణి, అక్కినేని సుశీల పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ "కేవలం చూపు, చిరునవ్వు, ఒక్క భావంతోనే పరవశింప చేసే నటన సావిత్రిదే అని కొనియాడారు. అమాయకత్వం, సహజత్వం, సాంప్రదాయ సౌందర్యం అన్నీ కలిసిన అరుదైన కళాకారిణి అని ఆయన పేర్కొన్నారు. ఆ రోజుల్లో హీరోయిన్‌కు ఉన్న ప్రాధాన్యం, పాత్ర బలం సావిత్రి వల్లే సాధ్యమైందన్నారు. ప్రస్తుతం సినిమా రంగంలో హీరోయిన్ పాత్రలు ప్రాధాన్యం కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాత్రకు తగ్గ నటన ఉన్న వారిని ఎంపిక చేయాలి. సినిమా కేవలం వ్యాపారం మాత్రమే కాదని, సంస్కృతిని విలువలను తరాలను చేరవేసే శక్తివంతమైన మాధ్యమం అని ఆయన వివరించారు. మహానటి చిరస్థాయి గుర్తింపు సావిత్రి పేరు చెప్పని తెలుగు మనిషి ఉండడమే కష్టం. అవార్డులకు మించి కోట్లాది ప్రజల ప్రేమే ఆమె నిజమైన గౌరవం అని ఆయన అన్నారు. చలనచిత్ర వీక్షణలో కుటుంబ విలువలు ఉండాలన్నారు. సినిమాలు కుటుంబమంతా కలిసి చూసే విధంగా, సందేశాన్ని ఇస్తూ, వినోదాన్ని అందించేలా ఉండాలి. అప్పుడు సినిమాలు సమాజ నిర్మాణంలో గొప్ప పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యువ దర్శకులు, నిర్మాతలు మంచి సందేశాలు, మంచి కుటుంబ విలువలు, సాంప్రదాయం ప్రతిబింబించే సినిమాలు రూపొందించాలని వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్మాతలు ప్రియాంక దత్తు, స్వప్న దత్తు, సావిత్రి క్లాసిక్ పుస్తక రచయిత సంజయ్ కిషోర్, సావిత్రి క్లాసిక్ పుస్తక ప్రచురణ కర్త బొల్లినేని కృష్ణయ్య, తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో సావిత్రి కూతురు విజయ చాముండేశ్వరి, కొడుకు సతీష్ కుమార్, టీడీపీ నాయకురాలు నన్నపనేని రాజకుమారి, సినీ విశ్లేషకుడు సంజయ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. అంతకముందు సావిత్రి నటించిన చిత్రాల నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.

## కాశీ తమిళ్ సంగమం 4.0లో సాగుతున్న సేజ్ అగస్త్య వెహికిల్ ఎక్స్‌పెడిషన్ హైదరాబాద్‌కు చేరిక

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కాశీ తమిళ్ సంగమం 4.0లో భాగంగా నిర్వహిస్తున్న సేజ్ అగస్త్య వెహికిల్ ఎక్స్‌పెడిషన్ (సేవ్) తమిళం%-%భారతీయ సంప్రదాయాల్లో నిక్షిప్తమైన నాగరికత మార్గాన్ని పునరావిష్కరిస్తూ చారిత్రక కార్ ర్యాలీగా కొనసాగుతూ ఈ రోజు హైదరాబాద్ చేరుకుంది. వివిధ రాష్ట్రాలను అనుసంధానిస్తూ దేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక, భాషా ఐక్యతను ప్రోత్సహించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ యాత్రకు ఏబీవీపీ హైదరాబాద్ మహానగర్ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. దక్షిణ మధ్య జోన్ ఏబీవీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరిగే శివ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ ఏబీవీపీ సిటీ సెక్రటరీ ప్రుత్వీ తేజల ఆధ్వర్యంలో జరిగిన స్వాగత కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ పాల్గొని యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సేజ్ అగస్త్య భారత్ యాత్రలో కీలక భాగంగా కొనసాగుతున్న ఈ సేవ్ యాత్ర దేశం పంచుకున్న వారసత్వంపై అవగాహన, గర్వభావాన్ని పెంచేందుకు రూపుదిద్దుకుంది. డిసెంబర్ 2న తమిళనాడు తెంకాసి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ డిసెంబర్ 10న కాశీ చేరుకోనుండగా, 2,460 కిలోమీటర్ల దూరాన్ని 15 నుంచి 20 కార్లతో దాదాపు వంద మంది ప్రయాణికులు కవర్ చేస్తున్నారు. సేజ్ అగస్త్యతో అనుబంధమైన ఈ మార్గం భారత జ్ఞానవ్యవస్థల నిర్మాణంలో తమిళనాడి పాత్రను స్పష్టంగా



ప్రతిబింబిస్తుండగా, పాండ్య రాజు ఆది వీర పరాక్రమ పాండ్యన్ వారసత్వాన్ని కూడా స్మరించుకుంటోంది. ఉత్తరదిశగా ప్రయాణించి శివాలయం నిర్మించడంతో తెంకాసి దక్షిణ కాశీగా పేరొందిన నేపథ్యాన్ని గుర్తు చేస్తూ, చెర, చోళ, పాండ్య, పల్లవ, చాళుక్య, విజయనగర సామ్రాజ్యాల మధ్య ఉన్న నాగరికత అనుసంధానాలను ఈ యాత్ర వెలుగులోకి తీసుకొస్తోంది. అలాగే సంప్రదాయ తమిళ సాహిత్యం, సిద్ధ వైద్యం, సంయుక్త భారతీయ వారసత్వ సంప్రదాయాలపై ప్రజల్లో అవగాహనను విస్తరింపజేస్తూ, సాంస్కృతిక ఐక్యత సందేశాన్ని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేస్తోంది.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం ముగింపు ఉత్సవాలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా మన రాజ్యాంగం గుర్తించబడిందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ నంద అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం అబిడ్స్ బొగ్గుల కుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో భారత రాజ్యాంగ దినోత్సవ ముగింపు ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి మార్గ నిర్దేశం చేసే అత్యున్నత చట్టమని, ఇది ప్రజల గౌరవం, సమానత్వం స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇస్తుందని న్యాయమూర్తి నంద పేర్కొన్నారు. పౌరులకు హక్కులతో పాటు విధులు కూడా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా హైకోర్టులో అపార సేవలు అందించి రిటైర్డ్ అయిన న్యాయమూర్తులు జస్టిస్ పి లక్ష్మణ రెడ్డి, జస్టిస్ వామన్ రావు దేశ్ పాండే, జస్టిస్ ఎంఎస్కే జైస్వాల్, జస్టిస్ జి శ్యాం ప్రసాద్, జస్టిస్ సి వై సోమయాజులు కు శాలువా, పూలమాల, జ్ఞాపికతో న్యాయమూర్తి నంద ఘనంగా సన్మానించి అభినందించారు. తెలంగాణ హైకోర్టు ప్రముఖ న్యాయవాదులకు విద్యావేత్తలకు తెలంగాణ హైకోర్టు ప్రముఖ న్యాయవాదులకు విద్యావేత్తలకు సంఘ సేవకులకు ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ వినోద్ కుమార్ దేశ్పాండే, సన్నిధానం కృష్ణ శర్మ, గోపిరెడ్డి బల్వంత్ రెడ్డి, సబియా సుల్తానా, ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఫసియుద్దిన్ అహ్మద్, కె ఈ హరి ప్రసాద్, పండరి, కౌసర్ ఫాతిమా, ప్రొఫెసర్ బి విజయలక్ష్మి, ప్రొఫెసర్ కె పద్మావతి, అల్తాఫ్ హుస్సేన్, ఏఎన్ మురళీకృష్ణ, మాట్టం శశిధర్, ఆసియా బేగం, కె రవీందర్, కోరెళ్ళ చంద్రయ్య ముదిరాజ్, హర్మల్ రవి ప్రకాష్, జి శ్యాంసుందర్ లను న్యాయమూర్తి నంద శాలువా పూలమాల ప్రశంసా పత్రం జ్ఞాపకతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పర్యావరణవేత్తగా ఇటీవల న్యూయార్క్ అమెరికాలో అవార్డు పొందిన లయన్ డాక్టర్. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ఘనంగా సన్మానించారు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ స్వాగతం ఉపన్యాసం చేస్తూ గత 40 సంవత్సరాలుగా చేసి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ రిసోర్స్ రిస్క్ స్కాలర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ట్రైనర్ డాక్టర్ రవితేజ. వ్యాఖ్యతగా అందరి మందలాలు పొందారు. ప్రోగ్రాం చీఫ్ అడ్వైజర్ మహమ్మద్ అక్బర్ షరీఫ్ వందన సమర్పణ చేశారు.

# ఈ నెల 8న చాముండేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి జవహర్ నగర్ కాలనీలోని చాముండేశ్వరీ దేవాలయంలో ఈ నెల 8 వ తేది సోమవా రం సంకటహర చతుర్థి సందర్భంగా ఉద యం 9.30 గంటలకు శ్రీ గణపతి హోమం, అదే రోజు సాయంత్రం 6.30 గంటలకు శ్రీ విజయ గణపతి స్వామి వారికి పంచామృ తాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసా దాలు స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ కోరింది

## శ్రీ దత్త జయంతి /పౌర్ణమి పూజలు!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ విశ్వావసు నామ సంవత్సర మార్గశిర మాసం శ్రీ దత్తాత్రేయ జయంతి / పౌర్ణమి సందర్భంగా శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ఆలయం, శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం,(విజయాడైరీ వెనుక వైపు)హనుమాన్ నగర్,తార్నాక లో శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి పంచామృత సహిత అభిషేకములు,శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ గురు దత్తాత్రేయ ,ఆయుష్ మరియు తదితర ప్రత్యేక హోమాలు పూజాకార్యక్రమాలు జరిపారు అన్న ప్రసాద వితరణ జరిగింది. 600మంది స్వామివారి భక్తులు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామి వారి భక్తా అణువులు లక్కరాజు నిర్మల / నరసింహా రావు. (దేవాలయ కమిటీ) ఈ వేడుకను నిర్వహించారు.

## గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలో రోల్ మోడల్‌గా నిలుస్తోంది

### -రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 8,9వ తేదిల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తోందని రాష్ట్ర రెవె న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి శనివారం నాడు ప్రత్యేకంగా పరిశీలించి,అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ఈ సమ్మిట్ దేశ,విదేశాలనుంచి ఆనేక రంగాల్లో విశేష గుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. గడచిన రెండు సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతోపాటు 2037- విజన్,2047- విజన్ ఈ రెండు సెక్టార్లకు సంబంధించిన ప్రభుత్వ లక్ష్యాలు,ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి సూచనల మేరకు ఈ రోజు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తిస్థాయిలో ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతోకాదని,ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి సారథ్యంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోను,ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. 2035నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒక ట్రిలియన్ డాలర్ ఏకానమీగా వృద్ధిని సాధించాలని ప్రభుత్వం తగిన ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్‌పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని, రాష్ట్ర ముఖ్యమంత్రి విమానాల రద్దుపై ఏప్పటికప్పుడు వచ్చే అతిథులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను సత్కరించిన యలమంచి ఉదయ్ కిరణ్ టీం



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ ఘనంగా సత్కరించారు. శనివారం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ టీమ్ ఘనంగా సన్మానించారు. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో శరత్, రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, వంశీ, నరేష్, ప్రవీణ్, రత్నాచారి, సతీష్, కామినేని వాసు, గోపి తదితరులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఎన్నికల్లో నవీన్ యాదవ్ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దలు చిన్న శ్రీశైలం యాదవ్‌ను కూడా టీమ్ సభ్యులు గౌరవప్రదంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ నాయకత్వంలో ప్రజాసేవ మరింత బలపడాలని, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ ఆకాంక్షించింది.

# హైదరాబాద్‌లో 30వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభం



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : హైదరాబాద్‌లో 30వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. డచ్ దర్శకుడు జెల్లె డి జోంగే రూపొందించిన ప్రేమ, వియోగం, విడిచిపెట్టడాన్ని ప్రధానంగా ఆవిష్కరించిన "మెమరీ లేన్" చిత్రాన్ని తొలి ప్రదర్శనగా చూపించగా ప్రేక్షకుల నుంచి ఉత్సాహభరిత స్పందన లభించింది. భారతదేశంలోనే యూరోపియన్ సినిమాలకు అతిపెద్ద వేదికగా నిలిచిన ఈ హైదరాబాద్ చాప్టర్‌లో ఈసారి 23 దేశాల నుంచి 23 విభిన్న చిత్రాలను ఎంపిక చేసి ప్రదర్శిస్తున్నారు. వ్యక్తిత్వం, కుటుంబ బంధాలు, ధైర్యం, మానవత్వం, ఆశ వంటి విశ్వవ్యాప్త అంశాలతో రూపొందిన ఈ చిత్రాలు డిసెంబర్ 5 నుంచి 14 వరకు ప్రసాద్ ల్యాబ్ ప్రీవ్యూ థియేటర్, శ్రీ సారథి స్టూడియోస్, అలయన్స్ ఫ్రాంసేజ్ హైదరాబాద్ వేదికల్లో ప్రదర్శించబడనున్నాయి. ఈ ఫెస్టివల్‌తో దేశవ్యాప్తంగా ఈ యు ఎఫ్ ఎఫ్ 2025 ఎడిషన్ ముగియనుంది. ఉద్ఘాటన కార్యక్రమంలో యూరోపియన్ యూనియన్ భారత ప్రతినిధి బృంద సభ్యుడు లొరెన్జో పారుల్లీ, శ్రీ సారథి స్టూడియోస్ చైర్మన్ ఎం.ఎస్.ఆర్.వి. ప్రసాద్, హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు కె.వి. రావు, అలయన్స్ ఫ్రాంసేజ్ హైదరాబాద్ డైరెక్టర్ మాడ్ మిక్స్వా, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్, హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ శ్యాన్ జి.కే., ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో లభించిన స్పందనపై యూరోపియన్ యూనియన్ భారత రాయబారి హెర్వే డెల్ఫిన్ మాట్లాడుతూ ఈ ఏడాది భారతదేశంలో నిర్వహించిన ఈ యు ఎఫ్ ఎఫ్ అత్యంత విశేష ఎడిషన్‌గా నిలిచిందని తెలిపారు. యూరప్‌లోని విభిన్న ప్రాంతాలు, వర్గాలు, జీవన స్థితుల నుంచి వచ్చిన కథలను చెప్పే సినిమాలను చూసేందుకు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని పేర్కొన్నారు. సినిమా కేవలం వినోదం మాత్రమే కాకుండా సామూహిక అనుభవమని హైదరాబాద్ ప్రేక్షకులు నిరూపించారని ప్రశంసించారు. ఫెస్టివల్ క్యూరేటర్ ఆర్టూర్ జబోర్స్కి 30వ ఎడిషన్ కోసం ఏ ఒక్క థీమ్‌కే పరిమితం కాకుండా యూరోపియన్ సినిమాకి చెందిన ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడం తమ లక్ష్యమని తెలిపారు. వివిధ భావాలు, దృక్కోణాలు, ప్రత్యేక కథలతో కూడిన సినిమాలను ఇంత ఆదరంతో భారత ప్రేక్షకులు స్వీకరించడమే నిజమైన ఫెస్టివల్ ఆనందమని పేర్కొన్నారు. ఫెస్టివల్ మళ్లీ హైదరాబాద్‌కు రావడంపై హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు కె.వి. రావు స్పందిస్తూ ఇది తమకు గర్వకారణమని అన్నారు. 23 దేశాల నుంచి వచ్చిన 23 సినిమాల ఎంపిక యూరప్ కథన సంప్రదాయాల వైశాల్యాన్ని ప్రతిబింబిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ 11 ఈ యు ఎఫ్ ఎఫ్ ఎడిషన్లను నిర్వహించి నగర సాంస్కృతిక వాతావరణాన్ని మరింత సమృద్ధిగా మార్చిందని చెప్పారు. ఈ ఏడాది ఈ యు ఎఫ్ ఎఫ్ లో ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, క్రోయేషియా, సైప్రస్, డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, హంగేరీ, ఐర్లాండ్, లాట్వియా, లిథువేనియా, లక్సెంబర్గ్, మాల్టా, నెదర్లాండ్స్, పోలాండ్, రొమేనియా, స్లోవాకియా, స్లోవేనియా, స్వీడన్, స్పెయిన్, ఉక్రెయిన్ దేశాల నుంచి వచ్చిన చిత్రాలు ప్రదర్శించబడనున్నాయి. యూరోపియన్ యూనియన్ భారత ప్రతినిధి బృందం, సభ్యదేశాల రాయబార కార్యాలయాలు, హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ కలిసి ఈ ఎడిషన్‌ను నిర్వహిస్తున్నాయి. అన్ని చిత్రాలు ఇంగ్లీష్ ఉపశీర్షికలతో ప్రదర్శించబడతాయని, 'ముందుగా వచ్చిన వారికి ముందుగా ప్రవేశం' విధానంలో ప్రేక్షకులను అనుమతిస్తామని నిర్వాహకులు తెలిపారు. కొన్ని సినిమాలకు 18 ఏళ్లు పైబడిన వారికి మాత్రమే అనుమతి ఉన్నందున చిత్ర రేటింగ్‌ను ముందుగా పరిశీలించాలని సూచించారు. సమకాలీన యూరోపియన్ సినిమాల వైవిధ్యం, సృజనాత్మకత, మానవ అనుభవాలకు దగ్గరైన కథనాలు ఈ ఫెస్టివల్‌లో స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని వెల్లడించారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ సింహపురి కాలనీ బీఆర్ఎస్ నాయకులు మణి స్వగృహంలో శనివారం వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా పడిపూజలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ బెంబడి బుచ్చిరెడ్డి, నాయకులు అశోక రెడ్డి, అంజి రెడ్డి, రాజీ రెడ్డి, దుర్గారావు, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్‌కు కొండాపూర్ డివిజన్ ఇన్‌చార్జ్ మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ నివాళులు



కొండాపూర్,మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం కొండాపూర్ డివిజన్ ఇన్‌చార్జ్ మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యానికి పునాది వేసి దేశ ప్రజలకు అనేక రాజ్యాంగ హక్కులు అందించిన డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాజిద్ భాయ్, నాగరాజు అన్న, హనుమంతరావు, చిన్న తిప్పే, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో పనిమనిషి దొంగతనం కేసును ఛేదించిన టోలిచౌకి పోలీసులు

## నిందితురాలినుంచి ఐదు లక్షల విలువైన బంగారు-వెండి అభరణాల స్వాధీనం






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇంట్లో పని మనిషి ఇంటి యాజమానురాలి బంగారు,వెండి అభరణాలకే కన్నంవేసి,తనకేమి తెలియనట్లుగా నటిస్తూన్న ఇంటి పని మనిషిని టోలిచౌకి పోలీసులు చాకచక్యంగా పట్టుకుని,ఏకంగా ఐదు లక్షల మేరకు బంగారు,వెండి అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ తెలిపారు. శనివారం ఉదయం టోలిచౌకి పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్‌తోపాటు ఎస్.ఐ.లతోకల్సి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన చోరి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 4వ తేదిన టోలిచౌకికి చెందిన ఎక్బాల్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన ఇంట్లో బంగారు,వెండి అభరణాలు చోరికి గురిఅయినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు,ఫిర్యాదును స్వీకరించిన ఇన్‌స్పెక్టర్ ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈ చోరి కేసును సీరియస్‌గా తీసుకుని,ధర్యాప్తును క్షుణ్ణంగా చేపట్టి,బాధితుడి ఇంట్లో పని మనిషి అయిన మాధురి అనురాధమీద గట్టీ నిఘా ఉంచి, ఆమె కదలికలపై ఆరా తీయగా,చోరి చేసిన బంగారు,వెండి అభరణాలను ఓం జ్వేల్లర్స్ దుకాణంలో అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా, ఆమెను పట్టుకుని,ఆమెనుంచి చోరి సొత్తును స్వాధీనం చేసుకుని అరెస్టుచేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈకేసును ఎంతో చాకచక్యంగా వ్యవహారించిన ఇన్‌స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్, అదనపు ఇన్‌స్పెక్టర్ జి. బాల్‌రాజ్, ఎస్.ఐ.పి. జి. రాఘవేంద్ర,ఎస్.ఐ.సతీష్‌కుమార్‌లను ప్రత్యేకంగా ఏ.సి.పి. అభినందించారు.

# జిపి ఎన్నికలను ప్రవర్తన నియామవాళికి అనుగుణంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 06): జిల్లాలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రవర్తన నియామవాళికి అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో బహుళ దశల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో, మునుపటి దశల్లో పోలింగ్ పూర్తయినప్పటికీ వెంటనే ఎన్నికల నియమ నిబంధనలు పూర్తి కావని ఆయన తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీలో ఎన్నికలకు సంబంధించి చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియామవళి వర్తిస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలోని సంబంధిత గ్రామీణ ప్రాంతాల పరోక్ష ఎన్నికలు పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలులో ఉండదని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తించే విధంగా అభ్యర్థులు , రిటర్నింగ్ అధికారులు జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడం మనందరి బాధ్యత

## బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా చందానగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ చూపించిన సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలు కొనసాగించేందుకు మనందరం కట్టుబడి ఉండాలని ఆయన ఆశయాలను నెరవేర్చడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్‌పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్, బీజేపీ నాయకులు పవన్, పాలెం శ్రీనివాస్, నవీన్, సురేందర్, శివ ప్రసాద్, సాయి చరణ్ గౌడ్, చందు, శ్రీకాంత్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

# డా.బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకై కృషిచేద్దాం

- వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్
- మార్కెట్ కమిటీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు

వికారాబాద్,మేజర్‌న్యూస్(డిసెంబర్ 06)ఃడా.బీఆర్ అంబ్కేదర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. శనివారం వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవమైన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు మిర్యానం సురేష్, రాజు నాయక్, వట్టం నర్సిములు,నాయకులు రహీం,గజేందర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.